prajathapana.com

News that matters



**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**

సంపుటి :01 సంచిక: 198 గురువారం 14 సెప్టెంబర్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ ములాఖత్‌కు అనుమతి



**అమరావతి, సెప్టెంబర్ 13**

తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ములాఖత్ కానున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబుతో పవన్ కల్యాణ్ పరామర్శించనున్నారు. ఇప్పటికే ములాఖత్ అయ్యేందుకు జైలు అధికారుల నుంచి అనుమతిలభించింది. అయితే, చంద్రబాబు, పవన్ మధ్య సుమారు 40 నిమిషాల పాటు భేటీ జరగుతుందని సమాచారం. ములాఖత్ తర్వాత ఇద్దరి మధ్య జరిగిన చర్చల వివరాలను మీడియాకు వెల్లడించే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ ఏం మాట్లాడనున్నారు అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఏపీ రాజకీయాల్లో ఇదొక కీలక పరిణామమేనని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. చంద్రబాబు అరెస్టును పవన్ ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆయన అరెస్ట్ అయిన క్షణం నుంచి తెలుగు దేశం పార్టీ శ్రేణులకు అండగా నిలిచారు వపన్ కల్యాణ్. అరెస్టు చేసిన రోజు విజయవాడకు రావడానికి జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు ఉద్రిక్తతలకు దారి తీశాయి. అర్ధరాత్రి హైడ్రామా నడిచింది. పోలీసుల తీరుకు నిరసనగా రోడ్డుపై పడుకుని నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు పవన్. ఆంధ్రప్రదేశ్‌లోకి వచ్చేందుకు వీసా, పాస్‌పోర్టు కావాలా అని ప్రశ్నించారు. వైసీపీపై తాను పోరాటం చేస్తానని ధైర్యం కల్పించారు. అంతేకాదు..తిరిగి మరోరోజు అంటే సోమవారం నాడు చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు ధర్నాలు చేయగా.. జనసేన పార్టీ వారికి మద్దతిచ్చింది. ఇదిలావుంటే సరైన సాక్ష్యాలు లేనప్పటికీ.. జ్యుడిషియల్ రిమాండ్

02

# ఏపీ అసెంబ్లీ సమావేశాలకు అంతా సిద్ధం

**విజయవాడ, సెప్టెంబర్ 13:**




వచ్చే వారంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. వినాయక చవితి తర్వాత అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు ప్రకటన చేశారు. అసెంబ్లీలో చర్చించబోయే అంశాలు ఏమిటి అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు వ్యవహారంతో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. లండన్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్.. పార్టీ ముఖ్యనేతలు, ఉన్నతాధికారులతో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో తాజా పరిణామాలు, శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. చంద్రబాబు అరెస్టు, అదుపులోకి తీసుకునే క్రమంలో జరిగిన ప్రతి అంశాన్ని జగన్ దృష్టికి అధికారులు, పార్టీ కీలక నేతలు తీసుకెళ్లారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు, ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, వైసీపీ పార్టీ కీలక నేతలు వైవీ సుబ్బారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సమయంలో సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన చీఫ్ విప్ ప్రసాదరాజు.. వచ్చే వారం అసెంబ్లీ సమావేశాలు జరగనున్నట్లు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్న నేపథ్యంలో.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గత ప్రభుత్వ అవినీతిపై అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడాలని సీఎం జగన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ జరిగినన్ని రోజులు రోజుకో సబ్జెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు ముఖ్యమంత్రి. ప్రస్తుతం ప్రభుత్వ పని తీరు.. గత ప్రభుత్వం చేసిన అవినీతిపై అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు వివరించాలని నిర్ణయించారు.

02

# సెప్టెంబర్ 17న ఆల్ పార్టీ మీటింగ్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13**

ఈ నెల 18 నుంచి 22 వరకూ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు పిలుపునిచ్చింది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన చేశారు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి. అయితే ఇంత వరకూ ఈ సమావేశాల అజెండా ఏంటో మోదీ సర్కార్ ప్రకటించలేదు. దీనిపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర మరో కీలక ప్రకటన చేసింది. సెప్టెంబర్ 17వ తేదీన అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. ప్రత్యేక సమావేశాల అజెండాపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసింది. "సెప్టెంబర్ 18 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న సాయంత్రం 4.30 గంటలకు అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తున్నాం. ఇప్పటికే ఆయా పార్టీల నేతలకు ఈ సమాచారం అందించాం"- ప్రహ్లాద్ జోషి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఈ ప్రత్యేక సమావేశాల అజెండా ఏంటని ఇప్పటికే కాంగ్రెస్ ప్రశ్నించింది. అంతే కాదు. వినాయక చవితి రోజునే పార్లమెంట్ సమావేశాలకు పిలవడమేంటని మండి పడింది. ఔఅఖ నేతలూ సమావేశాలు నిర్వహిస్తున్న తేదీలపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. "ఇండియాలోనే ప్రముఖ పండుగైన వినాయక చవితి రోజున పార్లమెంట్ సమావేశాలు పెట్టడమేంటి..? ఇది కచ్చితంగా హిందూ మనోభావాలను దెబ్బ తీయడమే. అసలు ఆ తేదీలు చూసే మేం షాక్‌కి గురయ్యాం"- సుప్రియా సూలే, ఎన్‌సీపీ నేతవిశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం...కేంద్రం ఈ ప్రత్యేక సమావేశాల్లో అమృత్ కాల్ గురించి

02

# చంద్రబాబు కేసులు విచారణ వాయిదా

**విజయవాడ, సెప్టెంబర్ 13**



స్కిల్ డవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అరెస్టు ఏపీలో హీట్ పుట్టిస్తోంది. ఈ క్రమంలో సరైన సాక్ష్యాలు లేకుండానే చంద్రబాబుకు జ్యుడిషియల్ రిమాండ్ విధించారంటూ పిటిషన్ వేశారు చంద్రబాబు తరపు లాయర్లు. ఈ నెల 10న ఏసీబీ కోర్టు విధించిన జ్యుడిషియల్ రిమాండ్ ఉత్తర్వులు కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ వేశారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ ముగిసే వరకూ ఏసీబీ కోర్టులో విచారణ నిలిపివేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు కోరారు. యాంటీ కరప్షన్ యాక్ట్ సెక్షన్ 13, ఐపీసీ 409లు చెల్లవని.. రాజకీయ ప్రతీకారంతోనే కేసు పెట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఇటు చంద్రబాబు.. అటు సీఐడీ తరుపున వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది. ఈ నెల

02

# చంద్రబాబుది ముగిసిన అధ్యాయం

**గలవినీతి సీఎంగాను రికార్డు**

**-డిప్యూటీ సీఎం కొట్టు**

**సత్యనారాయణ ఘాటు విమర్శలు**

**విజయవాడ, సెప్టెంబర్ 13**



చంద్రబాబుది ముగిసిన అధ్యాయమని 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేయడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో అవినీతి కేసుల్లో అరెస్ట్ అయిన తొలి ముఖ్యమంత్రిగాను చంద్రబాబు రికార్డ్ సృష్టించారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ఘాటుగా విమర్శించారు.

02



# చేదెక్కనున్న చక్కెర ధరలు !?

**ముంబై సెప్టెంబర్ 13**

నిన్నమొన్నటి వరకూ టమాటా, ఉల్లిగడ్డ, పప్పుధాన్యాల ధరలు భగ్గుమంటే త్వరలో దేశవ్యాప్తంగా చక్కెర ధరలు చేదెక్కనున్నాయి. మహారాష్ట్రలో కరువు కారణంగా చక్కెర దిగుబడి ఏకంగా నాలుగేండ్ల కనిష్టస్థాయికి పడిపోనుండటంతో చక్కెర ధరలు మోతెక్కనున్నాయి. 2023-24 సీజన్‌లో చక్కెర దిగుబడి 14 శాతం పడిపోనుందని అంచనా. చక్కెర సరఫరాలు తగ్గుముఖం పడితే ఆహార ద్రవ్యోల్బణం ఎగబాకుతుందనే ఆందోళన నెలకొంది. చక్కెర ఎగుమతుల్లో కేంద్ర ప్రభుత్వం కోత విధిస్తే ఇప్పటికే పదేండ్ల గరిష్ట స్థాయిలో పెరిగిన అంతర్జాతీయ చక్కెర ధరలు మరింత ఎగబాకుతాయి. మరోవైపు గ్లోబల్ షుగర్ ధరలు చుక్కలు తాకితే బలరాంపూర్ చినీ, ద్వారికేష్ షుగర్, శ్రీ రేణుక షుగర్స్, దాల్మియా భారత్ షుగర్ వంటి కంపెనీల లాభాల మార్జిన్లు పెరుగుతాయని, అప్పుడు

02

# ఏపీ అసెంబ్లీ సమావేశాలకు అంతా సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలకు ముందు అసెంబ్లీ సమావేశాల్లో కీలక అంశాలపై చర్చ జరపాలని మంత్రులకు, చీఫ్ విప్ లకు సీఎం ఆదేశించినట్లు సమాచారం. వారం రోజులపాటు నిర్వహించాలని అధికార పార్టీ భావించింది. కానీ, ఆ సమావేశాలను వారం నుంచి 10 రోజులకు పొడిగించాలా? లేదా తగ్గించడమా? అనేది ఏపీ ప్రభుత్వం బిజినెస్ అడ్వైజరీ కమిటీ నిర్ణయించనుంది. ఈ భేటీకి ముందే ఏపీ మంత్రివర్గం సమావేశం కానుంది. ఇందులో పలు నిర్ణయాలు తీసుకుంటుంది. సెప్టెంబర్ 15న సచివాలయంలో కేబినెట్ భేటీ జరగనుంది. సభలో ప్రవేశపెట్టబోయే బిల్లులపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అలాగే త్వరలోనే పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలతో సీఎం జగన్ కీలక సమావేశం నిర్వహించనున్నారు. జనంలో ఉండటంతో పాటు చంద్రబాబు అరెస్టుపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించే అవకాశాలున్నాయి. టీడీపీ చేసే తప్పుడు ప్రచారంపై జనంలో బాగా చెప్పాలని ఆదేశించనున్నారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్ ములాఖత్‌కు అనుమతి

(మొదటిపేజీ తరువాయి)

విధించడంపై చంద్రబాబు తరఫు న్యాయవాదులు పిటిషన్ వేశారు. ఈ నెల 10న ఏసీబీ కోర్టు విధించిన జ్యుడిషియల్ రిమాండ్ ఉత్తర్వులు కొట్టివేయాలంటూ, తదుపరి చర్యలు జరగకుండా స్టే విధించాలంటూ క్వాష్ పిటిషన్ వేశారు. అయితే.. ఈ క్వాష్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు గడువు కావాలని, సోమవారం విచారణ జరపాలని ఏఏజీ సుధాకర్‌రెడ్డి కోరారు. సోమవారం వినాయకచవితి పండుగ సెలవు ఉండటంతో ఆ మరునాడు వాదనలు వింటామని అన్నారు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి. దీంతో వచ్చే మంగళవారానికి ఈ పిటిషన్ వాయిదా పడింది. దీంతోపాటు అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా అదే రోజుకు వాయిదా పడింది. ఈ కేసులో చంద్రబాబు ఏ1గా ఉన్నారు. రింగ్ రోడ్డు కేసులో కూడా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టు అభ్యర్థించారు చంద్రబాబు. ఇది కూడా వచ్చే మంగళవారమే విచారణకు రానుంది.. అయితే వచ్చే సోమవారం వరకు చంద్రబాబును కస్టడీకి ఇవ్వొద్దని కోర్టు ఆదేశించింది.

# సెప్టెంబర్ 17న ఆల్ పార్టీ మీటింగ్

(మొదటిపేజీ తరువాయి)

చర్చించనుంది. అదే సమయంలో భారత్‌ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే అంశంపైనా చర్చ జరగనుం దని సమాచారం. చంద్రయాన్-3 మిషన్ సక్సెస్ అవడం, ఉ20 సమ్మిట్‌పైనా చర్చలు జరిగే అవకాశాలున్నాయి. అన్నింటికన్నా ముఖ్యంగా ఇండియా పేరుని భారత్‌గా మార్చే విషయంపైనా వాడివేడి చర్చ జరిగే అవకాశాలు చాలానే ఉన్నాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా దీనిపై వివాదం జరుగుతోంది. ఉ20 సమావేశాల్లోనే కేంద్రం భారత్ పేరుని ప్రమోట్ చేసింది. దీనిపై ఈ ప్రత్యేక సమావేశాల్లో ఓ తీర్మానం ప్రవేశపెట్టే అవకాశముందని సమాచారం

# రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య

**హైదరాబాద్, సెప్టెంబర్ 13**

హైదరాబాద్ లో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్యకు గురయ్యారు. గుర్తు తెలియని దుండగులు.. వ్యాపారి గొంతును కోసేశారు. పదునైన ఆయుధంతో అర్ధరాత్రి దాడి చేసి చంపేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. 28 ఏళ్ల నదీమ్ తాహే రియల్ ఎస్టేట్ వ్యాపారి. అయితే ఇతడు నిర్మల్ జిల్లా భైంసాకు చెందిన వాడు. సోదరి భర్త ఆరోగ్యం బాగాలేకపోవడంతో అతడి తల్లిదండ్రులు టోలిచౌక్ లోని వారి నివాసానికి వచ్చి ఉంటున్నారు. ఈక్రమంలోనే కొద్ది రోజుల క్రితం అతడి సోదరుడుతో పాటు నదీమ్ కూడా సోదరి ఇంటికి వచ్చారు. మంగళవారం రాత్రి టీ తాగేందుకు స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లాడు. రాత్రి అవుతున్నా ఇంటికి రాకపోయే సరికి కుటుంబ సభ్యులు ఫోన్ చేశా?రు. ఫోన్ ఎత్తిన నదీమ్ తాహే.. ఓ దాబాలో భోజనం చేస్తున్నాను, త్వరగానే ఇంటికి వచ్చేస్తానని చెప్పాడు. అలా చెప్పి చాలా సమయం గడుస్తున్నా నదీమ్ ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు మరోసారి ఫోన్ చేశారు. అయితే నదీమ్ మాత్రం ఫోన్ లేపలేదు. ఇలా ఎన్నిసార్లు ఫోన్ చేసినా అతడు స్పందించలేదు. ఉదయం అబ్దుల్ నదీమ్ హత్యకు గురయ్యాడంటూ... పోలీసులు అతడి కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి విషయం చెప్పారు. రాత్రి తమతో చక్కగా మాట్లాడిన కుమారుడిని ఇంత దారుణంగా హత్య చేయడాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడి తండ్రి అబ్దుల్ ఖయ్యూం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# ప్రైవేటు ఆసుపత్రి ముందు అందోళన

**అనంతపురం**

అనంతపురం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సకాలంలో వైద్యం అందని కారణంతోనే తమ బిడ్డ ప్రాణం పోయిందని తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేశారు. గుడిబండ మండలం శంకరగల్లుకు చెందిన ఓబులేసు, కళావతి దంపతులు నాలుగు నెలల బాలుడిని మడకశిరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. బాలుడు తీవ్ర అస్వస్థతకు గురవడంతో ఉదయం నుంచి ఆసుపత్రి వద్దనే ఉన్నా.. ఎంతసేపైనా వైద్యం చేయలేదని, చివరకు వైద్యం చేసి ఆక్సిజన్ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని వైద్యుడు సూచించారన్నారు. ఆక్సిజన్ పెట్టించుకుని తిరిగి ఆసుపత్రికి రాగా మెరుగైన వైద్యం కోసం హిందూపురం వెళ్లాలని సూచించడంతో ఆసుపత్రికి బయటకు రాగానే బాలుడు మృతి చెందాడని తల్లిదండ్రులు విలపించారు. అనంతరం కొద్ది సేపు ఆసుపత్రి ముందు బాధితులు ఆందోళన చేయగా పోలీసులు అక్కడకు చేరుకుని సర్దిచెప్పగా వైద్యుడు, బాలుడి తల్లిదండ్రులు, బంధువులు చర్చించుకున్న అనంతరం మృతదేహం తీసుకుని స్వగ్రామానికి వెళ్లారు. వైద్యుడిని వివరణ కోరగా బాలుడికి శ్వాసకోస సమస్య ఉందని తెలియజేసి వెంటనే హిందూపురం వెళ్లాలని చీటి రాసి ఇచ్చానని, బాలుడికి పాలు పట్టే సమయంలో పాలుపొగబారి ముక్కులోకి వెళ్లి ఊపిరాడక మృతిచెంది ఉంటాడని తెలిపారు.

# టీడీపీ నేతల గృహనిర్బంధం పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**విజయవాడ, సెప్టెంబర్ 13**


చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో నిరసనలు తెలుపుతున్న టీడీపీ నేతల గృహనిర్బంధం పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. ఆ పార్టీ నేతలను గృహనిర్బంధం చేయడంపై వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే ప్రతిపక్షాలను, ముఖ్యంగా టీడీపీ నేతలను టార్గెట్ చేస్తోందని పిటిషనర్ వాదనలు వినిపించారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో టీడీపీ నేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారని కోర్టు దృష్టికి పిటిషనర్ తరుపు న్యాయవాది యలమంజుల బాలాజీ తీసుకువచ్చారు. గృహ నిర్బంధం చేయడం చట్టవ్యతిరేకమైన చర్యని న్యాయవాది బాలాజీ తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21కు ఈ చర్యలు విరుద్ధమని ఆయన కోర్టుకు విన్నవించారు. సుప్రీంకోర్టు నిబంధనలు ప్రభుత్వం ఉల్లంగిస్తోందని బాలాజీ వాదనలు వినిపించారు. ప్రభుత్వం వివక్ష పాటిస్తోందని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

# చంద్రబాబు కేసులు విచారణ వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

19కి వాయిదా వేస్తూ ఏపీ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. అయితే, సీఐడీ కస్టడీకి ఇవ్వొద్దని చంద్రబాబు లాయర్లు కోరగా.. సోమవారం వరకు కస్టడీకి ఇవ్వొద్దని ఏపీహైకోర్టు ఆదేశించింది. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సందర్భంగా.. చంద్రబాబుపై ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని ఆయన తరపున లాయర్లు కోరారు. యాంటీ కరప్షన్ యాక్ట్ సెక్షన్ 13 ఐపీసీ 409 చెల్లవని, సాక్ష్యాలు లేకున్నా రాజకీయ ప్రతీకారంతోనే కేసు పెట్టారని పిటిషన్‌లో చంద్రబాబు లాయర్లు వివరించారు. అయితే, ఆధారాలతో రిపోర్టు ఇచ్చామని సీఐడీ తరపు లాయర్లు న్యాయస్థానానికి వాదనలు వినిపించారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై విచారణ సందర్భంగా.. సీఐడీ తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు.

అయితే కేసు ప్రాథమిక దశలో ఉందని.. కౌంటర్ దాఖలుకు టైమ్ కావాలని ఏఏజీ సుధాకర్ రెడ్డి వివరణ ఇచ్చారు. కోర్టు నెం 4లో చంద్రబాబు కేసులో 17 ఏ పై పోటాపోటీ వాదనలు కొనసాగాయి. అనంతరం ధర్మాసనం కౌంటర్ పిటీషన్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది. ఈ కేసులో పూర్తి వాదనలు వినాల్సి ఉందని.. కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలంటూ ధర్మాసనం పేర్కొంది.క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఏమందంటే?చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై విచారణను ఉన్నత న్యాయస్థానం వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. ఇరువైపుల వాదనలు వినాల్సి ఉందని హైకోర్టు పేర్కొంది. కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. చంద్రబాబు రిమాండ్ రాజ్యాంగ విరుద్ధమని, చంద్రబాబు అరెస్టుకు ముందు గవర్నర్ అనుమతి తీసుకోలేదని, రాజకీయ కక్షతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారని చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రాను న్యాయమూర్తి ప్రశ్నించారు. గతంలో తాను పీపీగా పనిచేశానని, అభ్యంతరాలు ఉంటే చెప్పాలన్న జడ్జి.. అభ్యంతరాలు ఉంటే వేరే బెంచ్‌కు మారుస్తామని పేర్కొన్నారు. తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవన్న చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. సోమవారం వరకు కస్టడీపై నిర్ణయం తీసుకోవద్దని ఏసీబీ కోర్టును హైకోర్టు ఆదేశించింది. అంటే అప్పటి వరకు కస్టడీ పిటిషన్‌పై విచారణ చేపట్టవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ నెల 18న కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు విచారణ చేపట్టనుంది. పోరాటమే శరణ్యంఅన్ని ప్రయత్నాలు చేసినా న్యాయం కనుచూపు మేరలో కనిపించనప్పుడు కత్తి పట్టడం సరైన చర్య అవుతుందంటూ ఆసక్తికర ట్వీట్ చేశారు ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా. పోరాటం చేయడం కూడా సరైన చర్యే అవుతుందని ఈ ట్వీట్‌లో కోట్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు తరపున కోర్టులో వాదనలు వినిపిస్తున్న లూథ్రా, ఈ సమయంలో ఇలాంటి ట్వీట్ చేయడం ఆసక్తికరంగా మారింది. పంజాబీల గురువు గురు గోబింద్ సింగ్ అప్పటి మొఘుల్ చక్రవర్తి ఔరంగజేబ్‌ను ఉద్దేశించి రాసిన జఫర్‌నామాలో ఈ మాటలున్నాయి. దీనికి సంబంధించి ఉర్దూలో గురుగోబింద్ సింగ్ మాటల ఫొటోను ట్యాగ్ చేశారు.క్వాష్ పిటిషన్ పై విచారణ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి. విచారణ చేపట్టే ముందు ఇరువర్గాల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. నేను గతంలో స్టేట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసాను.. మీకు అభ్యంతరం ఉంటే నాట్ బిఫోర్ మీ అని ఇస్తానన్నారు. అయితే ఇరు పార్టీల న్యాయవాదుల అంగీకారం తెలపడంతో కేసు విచారణ చేపట్టారు. సరైన సాక్ష్యాలు లేకుండానే జ్యుడిషియల్ రిమాండ్ విధించారంటూ పిటిషన్ వేశారు చంద్రబాబు తరపు లాయర్లు. ఈ నెల 10న ఏసీబీ కోర్టు విధించిన జ్యుడిషియల్ రిమాండ్ ఉత్తర్వులు కొట్టివేయాలంటూ క్వాష్ పిటిషన్ వేశారు.హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు గడువు కావాలని ఏఏజీ సుధాకర్‌రెడ్డి కోరారు. సోమవారం విచారణ జరపాలని న్యాయవాదులు కోరారు.



అయితే సోమవారం వినాయకచవితి సెలవు కావడంతో మంగళవారం వాదనలు వింటామన్నారు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డి. మరోవైపు అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా మంగళవారానికి వాయిదా పడింది. ఈ కేసులో చంద్రబాబు ౦1గా ఉన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్ట్‌లో అప్పీల్ చేశారు చంద్రబాబు.రాజమండ్రి జైలులో చంద్రబాబు భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టారు డీఐజీ రవికిరణ్. స్నేహ బ్లాక్‌తో పాటు పరిసరాలను పరిశీలించారు. సెంట్రల్ జైలులో సెక్యూరిటీ సహా పలు అంశాలపై తనిఖీలు చేశారు. ఇప్పటికే జైలులో చంద్రబాబుకు 4+1 భద్రత కల్పించారు. చంద్రబాబు భద్రతపై ప్రభుత్వ బాధ్యత అని ఏఏజీ పొన్నవోలు ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు బాబు అరెస్ట్, రిమాండ్‌కు నిరసనగా టీడీపీ శ్రేణులు నిరసన కొనసాగిస్తున్నారు. విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రిలే నిరాహార దీక్షకు దిగిన టిడిపి కార్యకర్తలను అడ్డుకునేందుకు యత్నించారు పోలీసులు. దీంతో పోలీసులకు, టిడిపి కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. బలవంతంగా దీక్షలను అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు నేతలు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ గుంటూరు జిల్లా రేపల్లె బూరగలమ్మ వారి దేవస్థానములో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టారు టీడీపీ నేతలు. ఆ తర్వాత ర్యాలీ చేశారు

# చంద్రబాబుది ముగిసిన అధ్యాయం

(మొదటిపేజీ తరువాయి)

అవినీతి కేసులో ఇరుక్కుని నిండా మునిగిన చంద్రబాబుకు, తెలుగుదేశం పార్టీకి జనసేన మద్దతు పలకడం పవన్ కళ్యాణ్ మెడకు రాయి కట్టుకుని గోదావరిలో దూకినట్లేనని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవినీతి కేసుల్లో అరెస్ట్ అయిన మాజీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయంగా మంట గలిపాడని విమర్శించారు. రాష్ట్రం పరువు తీసిన చరిత్ర హీనుడిగా చంద్రబాబు మిగిలిపోతాడు అన్నారు. చంద్రబాబు జీవితం అంతా పాపాల పుట్ట, అవినీతి చిట్టాలే అన్నారు. పొలిటికల్ మేనేజ్మెంట్ లో సిద్ధహస్తుడని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అయిన తొమ్మిది నెలలకే ఎన్టీరామారావు కు వెన్నుపోటు పొడిచి పదవిని బలవంతంగా లాక్కుని చివరకు ఎన్టీఆర్ మరణానికి చంద్రబాబు కారకుడు అయ్యాడు అన్నారు. చివరకు పార్టీ సింబల్ ను కూడా లాక్కోవడానికి చంద్రబాబు ఆనాడు ఎంత నీచానికి దిగజారాడో చరిత్ర చెబుతుంది అన్నారు. అధికార దాహం, ధన దాహం తప్ప ప్రజల గురించి ఏనాడు పట్టలేదన్నారు. ఒకసారి వెన్నుపోటు పొడిచి, మరోసారి బిజెపితో జతకట్టి, ఇంకోసారి మారిన మనిషిని అని నమ్మించి చంద్రబాబు అధికారంలోకి వచ్చాడు తప్ప సొంత బలంతో ఏనాడూ రాలేదు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఒక హైదరాబాద్ మొత్తం రాష్ట్రం ఉన్నట్లుగా మన డబ్బులన్నీ తీసుకెళ్లి సైబరాబాద్, ఔటర్ రింగ్ రోడ్ లో పెట్టుబడి పెట్టి తన మనుషులకు అక్రమ మార్గంలో మేలు చేశాడని ఆరోపించారు. మోసం, దగా, వెన్నుపోట్లకు పుట్టిన హైబ్రిడ్ నాయకుడు చంద్రబాబు అని ఘాటుగా విమర్శించారు. కన్న తండ్రి చనిపోతే కనీసం తల కొరివి పెట్టని పెద్ద కొడుకుగా చంద్రబాబు నీచ చరిత్ర కలిగినవాడు అన్నారు. సొంత తమ్ముడ్ని జైలులో పెట్టినట్లు ఇంటికి పరిమితం చేశాడన్నారు. చంద్రబాబుకు అసలు మానవత్వం, విలువలు లేవని రాక్షసుడితో సమానమని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్షల కోట్ల అక్రమంగా సంపాదించిన చంద్రబాబుకు డబ్బుతో ఏమైనా చేయవచ్చని కావరం పట్టిందన్నారు. ఎన్నికల సమయంలోనూ ప్రజలకు కుక్క బిస్కెట్లు వేసినట్లు డబ్బులు విసిరితే వాళ్లే ఓట్లు వేస్తారని అతి చులకన భావం కలిగిన నాయకుడు చంద్రబాబు అన్నారు. ఆనాడు జగన్ ఓదార్పు యాత్రకు ప్రజల నుండి విపరీతమైన స్పందన రావడంతో కాంగ్రెస్, చంద్రబాబు కొమ్మక్కై జగన్ పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారని ఆరోపించారు. 2014 జూన్ 16న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు మూడు నెలలు తిరగకుండానే 371 కోట్లు స్కిల్స్ స్కాంకు పాల్పడ్డాడు అంటే ఎంత అధికార దాహంతో, ధన దాహంతో ఉన్నాడో అర్థం చేసుకోవచ్చన్నారు. 2004 నుంచి 2014 వరకు 10 ఏళ్లపాటు అధికారానికి దూరంగా ఉన్న తెలుగుదేశం పార్టీ చంద్రబాబు ఎప్పుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చేద్దామా, ఎంత దోచేసుకుందామని అర్రులు చాచారు తప్ప ప్రజల కోసం పట్టించుకోలేదన్నారు. చంద్రబాబును అరెస్టు చేసిన, రిమాండ్ కు పంపిన ప్రజలు అయ్యో పాపం అనే పరిస్థితి లేదన్నారు. ప్రజలు కానీ, పార్టీ శ్రేణులు గాని రోడ్లు ఎక్కి వారు ఊహించిన స్థాయిలో స్పందించకపోవడంతో సాక్షాత్తు భువనేశ్వరి, లోకేష్, బాలకృష్ణ కూడా స్వయంగా వారే ప్రజలు స్పందించాలని కోరడం గమనించాలన్నారు. జనం స్పందించకపోవడం బట్టి తెలుగుదేశం నాయకులు తమ భవిష్యత్తుపై అంతర్మధనంతో పునరాలోచన చేసుకుంటున్నారు అన్నారు. అసలు ఈ పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉండటమే బెటర్ అనే నిర్ణయానికి వస్తున్నారన్నారు. చంద్రబాబును లోపల వేస్తేనే స్పందించని జనం రేపు ఇక పార్టీకి ఓటు ఏమి వేస్తారని తెలుగుదేశం నాయకులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్ వ్యవహారంలో ప్రభుత్వం ప్రతీకార చర్య గాని, కక్ష సాధింపుగాని ఏమీ లేదన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదని తప్పు చేసిన వాడు ఎల్లకాలం తప్పించుకు తిరగలేడని ఏదో ఒక రోజు దొరికిపోవడం ఖాయమని చంద్రబాబు విషయంలో ఋజువైందన్నారు. జీఎస్టీ చెల్లించకుండానే రికవరీ కోసం ప్రయత్నించడంతో ఈ కుంభకోణం బయటపడిందన్నారు. తెలుగుదేశం అధికారంలో ఉండగానే జిఎస్టి ఇంటెలిజెన్స్ విభాగం ఈ విషయాన్ని హెచ్చరించిన చంద్రబాబు బయటకు పొక్కకుండా తొక్కి పెట్టి ఉంచాడన్నారు. ఢిల్లీ నుంచి ఖరీదైన లాయర్లను తీసుకువచ్చిన చేసిన తప్పు నుంచి చంద్రబాబు తప్పించుకోలేకపోయాడు అన్నారు. అమరావతి రియల్ ఎస్టేట్ కుంభకోణంతో ప్రపంచంలోనే కుబేర రాజకీయ నాయకుడిగా చంద్రబాబు అవతరించాలనుకున్నాడని ఆరోపించారు. చంద్రబాబును అరెస్టు చేసిన జనం స్పందించకపోవడంతో చివరకు డబ్బులు ఇచ్చి కిరాయి మనుషులతో నిరాహార దీక్షలు చేయించుకునే పరిస్థితికి తెలుగుదేశం పార్టీ దిగజారిపోయిందని డిప్యూటీ సీఎం కొట్టు విమర్శించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు వరద రావడం, అవినీతి కేసుల్లో చంద్రబాబు జైలుకు వెళ్లడం ఇవన్నీ చూస్తుంటే ప్రభుత్వం చేసిన మహా యజ్ఞం ఫలించినట్లు ఉందని తెలుగుదేశం నాయకుల్లోనే చర్చ జరుగుతుందన్నారు. 2003లో అలిపిరి ఘటనలోనూ ప్రాణాపాయం నుంచి చంద్రబాబు త్రుటిలో తప్పించుకున్నప్పుడు సానుభూతి వస్తుందని ఊహించే సానుభూతి రాకపోగా 2004 ఎన్నికల్లో ఓడిపోవడంతో ఇప్పుడు మళ్లీ 2024 ఎన్నికల్లోను అదే పరిస్థితి పునరావృతం అవుతుందని తెలుగుదేశం నాయకులే ప్రైవేట్ సంభాషణలో చెప్పుకుంటున్నారన్నారు.. వారిలో అభద్రతాభావం పెరిగిపోతుందన్నారు. కన్న తండ్రి చంద్రబాబును జైలుకు పంపితే సొంత కొడుకు లోకేష్ రోడ్డెక్కి బయటాయించలేదని దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ మాత్రం నడిరోడ్డుపై నానా హంగామా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేడు, రేపు ఎప్పుడు తెలుగు దేశానికి చంద్రబాబుకే తన మద్దతు అని పవన్ కళ్యాణ్ ప్రకటించడం ద్వారా ఇక జీవితకాలం జనసేన పార్టీ చంద్రబాబుకు ఊడిగం చేయడానికి పెట్టినట్లు స్పష్టమైపోయిందన్నారు. ఇప్పటికైనా జనసైనికులు, వీర మహిళలు, పవన అభిమానులు ఆలోచించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎవరి చనిపోయిన చంద్రబాబు గురించి చనిపోయారని అనుకోవడం వాళ్ళ భ్రమన్నారు. ఈ రకంగా అయినా చనిపోయిన కుటుంబాలకు 10 లక్షల రూపాయలు చొప్పున ఇస్తే అవినీతి సొమ్ములో కొంతైనా ప్రజలకు పంచిపెట్టినట్లు అవుతుంది అన్నారు. తెలుగుదేశానికి ఎప్పటికీ జనసేన మద్దతు అని ప్రకటించడం ద్వారా పవన్ కళ్యాణ్ తన మెడకు తానే రాయి కట్టుకుని గోదావరిలో దూకినట్లు ఉందన్నారు. అవినీతి కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు ఇక చరిత్ర హీనుడిగా మిగిలిపోయాడని, స్కాంస్టార్ గా కొత్త బిరుదు సొంతం చేసుకున్నాడని, రాజకీయంగా చంద్రబాబుది ఇక ముగిసిన అధ్యాయమని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పిటిసి ముప్పిడి సంపత్ కుమార్, తాడేపల్లిగూడెం వైస్ ఎంపీపీ కట్టా రంగబాబు, మండల యూత్ ప్రెసిడెంట్ ములకల రాంబాబు, వైకాపా యువజన నాయకులు కొట్టు విశాల్ పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భావ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జగిత్యాల**

ప్రజల ఆరోగ్య విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. బుధవారం రోజున భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్ విధానం ద్వారా "ఆయుష్మాన్ భావ" కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని ప్రజలందరికి నాణ్యమైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని, దేశ ప్రజలందరూ వాటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో దృశ్య మాధ్యమాన్ని కలెక్టర్, అధికారులు, మెడికోలు, తదితరులు తిలకించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ప్రారంభించిన "ఆయుష్మాన్ భావ" కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏ ఒక్కరిని కూడా వదిలివేయకుండా ఈ కార్యక్రమం కింద ఆరోగ్య సేవలు పొందాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆరోగ్య సేవలకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో, పల్లె, పట్టణ దవఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



ప్రతీ జిల్లాలో వైద్య కళాశాలలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, కంటి వెలుగు, ఆరోగ్య మహిళా కార్యక్రమాలను విస్తృతంగా అమలు పరుచడం జరుగుతున్నదని అన్నారు. టి-హబ్ లను ఏర్పాటు చేసి 134 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ప్రజలకు అందించడం జరుగుతున్నదని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను నిర్వహించడం జరుగుతున్నదని కలెక్టర్ వివరించారు. జిల్లాలో నిరంతర వైద్య సేవలందించేందుకు వైద్యాధికారులు ,సిబ్బంది అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ నాణ్యమైన సేవలందిస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లాను అగ్రభాగాన నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం అవయవ దానం పై హాజరైన వారందరితో ప్రతిజ్ఞ నిర్వహించారు. టి.బి. వ్యాధిగ్రస్తులకు భోజన కిట్లను పంపిణి చేసిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు ఆర్. రాజేశ్వర్ (కోరుట్ల), అజయ్ రెడ్డి (జగిత్యాల) లను శాలువాలతో కలెక్టర్ సత్కరించారు..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్, ఇతర వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, జిల్లా అధికారులు, మెడికోలు, నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమించింది... ఆత్మహత్య చేసుకుంది

**హైదరాబాద్, సెప్టెంబర్ 13**

ప్రేమలో విఫలమైతే ఇక జీవితం లేదనుకుంటారు. చావే సరణ్యమని భావిస్తారు. చివరకు ఆత్మహత్యకు పాల్పడుతుంటారు. ఆ సమయంలో కన్న తల్లిదండ్రులు కూడా కంటికి కనిపించరు. ప్రేమ లేకపోతే జీవితమే లేదని భావిస్తారు కానీ.. వారి కనిపెంచిన తల్లిదండ్రులను కన్నీటి సాగరంలో ముంచేస్తున్నారు. ఓ యువతి చేసిన పనికూడా అలాంటిదే.. ప్రాణంగా ప్రేమించిన యువకుడు తనను కాదని వేరే అమ్మాయితో పెళ్లి చేసుకున్నాడనే వార్త భరించలేక పోయిన ఆ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది.ఆత్మహత్య చేసుకున్న యువతి పేరు మౌనికగా గుర్తించారు. మౌనిక స్వస్థలం మంచిర్యాల జిల్లా. ఆమె తల్లిదండ్రులు మంచర్యాలలోని పద్మశాలి కాలనీలో నివసిస్తున్నారు. తండ్రి రాజనర్సు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. తల్లి విజయలక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్త. మౌనిక (23) ఇంజినీరింగ్ పూర్తి చేసింది. ఆ తర్వాత హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో చేరింది. స్నేహితురాలితో కలిసి ఆస్బెస్టాస్ కాలనీ సమీపంలోని నెహ్రూనగర్‌లో ఓ గదిని అద్దెకు తీసుకుంటోంది. సాయికుమార్ అనే యువకుడిని మౌనిక కొంతకాలంగా ప్రేమిస్తోంది. ఈ విషయం రెండు నెలల క్రితం తల్లిదండ్రులకు చెప్పింది. దీనికి మౌనిక తల్లిదండ్రులు అంగీకరించలేదు. మౌనిక ఇంట్లో ఒప్పుకోకపోవడంతో ఆ యువకుడు మరో యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఈ విషయం తెలిసి మౌనిక తీవ్ర మనోవేదనకు గురైంది. రోజూ రాత్రి తల్లిదండ్రులకు ఫోన్ చేసే మౌనిక సోమవారం రాత్రి తల్లిదండ్రులకు ఫోన్ చేసినా స్పందించలేదు. మంగళవారం ఉదయం కూడా తల్లిదండ్రులు ఫోన్ చేశారు. అప్పుడు కూడా మౌనిక ఫోన్ ఎత్తలేదు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు మౌనిక స్నేహితురాలికి ఫోన్ చేశారు.అయితే మౌనిక స్నేహితురాలు మాత్రం ఆమె గదిలో లేదని, స్వగ్రామానికి వచ్చిందని చెప్పింది. వారం రోజులుగా ఆమె ఇక్కడే ఉంటోంది. మౌనిక ఫోన్ ఎత్తడం లేదని తల్లిదండ్రులు చెప్పడంతో.. స్నేహితుడిని రూమ్‌కి పంపి కనుక్కుని వస్తానని చెప్పింది. ఈ మేరకు స్నేహితుడిని గదిలోకి పంపగా.. గది తలుపులు తెరుచుకున్నాయి. లోపలికి వెళ్లి చూడగా మౌనిక అపస్మారక స్థితిలో కనిపించింది. ఆమె శరీరం పచ్చగా మారిపోయింది. చుట్టూ చూసేసరికి పురుగుల మందు డబ్బా కనిపించింది. వెంటనే తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం తెలియజేసి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని తెలిపింది. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మౌనికను పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు మౌనిక మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మౌనిక ఆత్మహత్యపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దీనిపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

# జూనియర్ ఆర్టిస్ట్ దారుణ హత్య

**విజయనగరం జిల్లా** :

రాగోలుకు చెందిన 20ఏళ్ల సాయి.. హైదరాబాద్‌లో ఉంటున్నాడు. యూట్యూబ్‌లో వీడియో పోస్ట్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి ఓ యువతితో పరిచయం అయ్యింది. ఆమె జూనియర్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తోంది. ఇద్దరి పరిచయం ప్రేమగా మారింది. కొన్నాళ్లకు సాయి ప్రవర్తన నచ్చక ఆమె దూరం పెట్టింది. ఆ తర్వాత ఆమెకు మహబూబాబాద్ జిల్లా సంకిస గ్రామానికి చెందిన 18ఏళ్ల కార్తీక్ దగ్గరయ్యాడు. కార్తీక్.. హైదరాబాద్‌లో జూనియర్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరూ చాలా సన్నిహితంగా ఉంటూ వచ్చారు. యూసుఫ్‌గూడలోని కార్తీక్ సోదరుడు శంకర్ ఉంటున్న గదికి వెళ్లి... మూడు రోజులు అక్కడే గడిపారు. ఈ విషయం తెలిసి సాయి తట్టుకోలేకపోయాడు. అందుకే కార్తీక్ హత్యకు ప్లాన్ చేశారని పోలీసుల విచారణలో తేలింది. విజయనగరం జిల్లాకు చెందిన సురేష్, రఘు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన జగదీశ్... సాయి స్నేహితులు. ముగ్గురు స్నేహితుల సాయంతో కార్తీక్ హత్యకు ప్లాన్ చేశాడు సాయి. గత నెల 13న రెండు బైక్‌లపై కార్తీక్ గదికి వెళ్లారు. యువతి దుస్తులు కొన్ని తమ గదిలోనే ఉండిపోయాయని.. వచ్చి తీసుకెళ్లమని చెప్పాడు. నిజమే అని నమ్మిన కార్తీక్... వారితో కలిసి బైక్‌పై వెళ్లాడు. ఓల్డ్ బోయిన్‌పల్లి ఎయిర్‌పోర్ట్ దగ్గర అటవీప్రాంతం వైపు కార్తీక్‌ను తీసుకెళ్లారు సాయి, అతని ఫ్రెండ్స్. అక్కడ కార్తీక్‌పై దాడి చేశారు. చెట్టుకు కట్టేసి కత్తితో పక్కటెముకల్లో పొడిచేశారు. కత్తి వంకర పోవడంతో.. బాధితుడిని కిందపడేసి పీకకోసేశారు. బండరాయితో తల బద్దలుకొట్టారు. చనిపోయాడని నిర్ధరించుకున్నాక సాయి, అతని ముగ్గురు స్నేహితులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కార్తీక్ చంపేసిన తర్వాత ముగ్గురు నిందితులు సొంతూళ్లకు వెళ్లిపోగా.. సాయి మాత్రం మృతుడి హైదరాబాద్‌లోనే ఉండిపోయాడు. గతనెల 13 నుంచి కార్తీక్ కనిపించకపోయే సరికి... అతని సోదరుడు శంకర్ జూబ్లీహిల్స్ పోలీసులకు కంప్లెయింట్ ఇచ్చాడు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు కీలక విషయాలు రాబట్టారు. సీసీ ఫుటేజీ, ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా.. ఎంక్వైరీ చేసి... సాయి, అతని ముగ్గురు స్నేహితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని ప్రశ్నించడంతో.. కార్తీక్ హత్య బయటపడింది. నలుగురూ కలిసి కార్తీక్‌ను చంపేసినట్టు విచారణలో అంగీకరించారు. ఈ హత్యలో యువతి ప్రమేయం ఏమైనా ఉందా..? అనే కోణంలోనే పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# పదవీ విరమణ వయస్సు మరో ఐదేళ్లు పెంపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 13**

ఉద్యోగులకు శుభవార్త. వారి పదవీ విరమణ వయస్సును ఐదేళ్లు పెంచారు. దీంతో ఇప్పుడు ఉద్యోగులు 65 ఏళ్ల వరకు సర్వీస్ బెనిఫిట్స్ పొందే అవకాశం ఉంటుంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయంతో ఎట్టకేలకు ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, మినీ అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల పదవీ విరమణ వయస్సును 60 నుండి 65 సంవత్సరాలకు పెంచింది. పదవీ విరమణ వయస్సు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 30 నుండి చెల్లుబాటు అవుతుంది. పదవీ విరమణ పొందుతున్న అంగన్‌వాడీ టీచర్లకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు.మినీ అంగన్‌వాడీ అసిస్టెంట్లు, టీచర్లకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేయనున్నారు. అంతే కాదు ఉపాధ్యాయులు, సహాయకులకు కూడా ఆసరా పింఛను అందజేయనున్నారు. తెలంగాణ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన ఈ నిర్ణయం తీసుకున్నారు. అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులకు 50 ఏళ్ల వరకు రూ.2 లక్షల బీమా, 50 ఏళ్లు పైబడిన వారికి రూ.200,000 ఎక్స్‌గ్రేషియా అందజేస్తారు. సర్వీసులో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు మరణిస్తే రూ.20వేలు, సహాయకులు సర్వీసులో చనిపోతే రూ.10వేలు తక్షణ సాయం అందజేస్తామని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 70,000 మందికి పైగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులకు గణనీయమైన ప్రయోజనాలు చేకూరనున్నాయి.తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.115 కోట్ల అదనపు ఆర్థిక భారం పడనుంది. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులకు అత్యధిక వేతనాలు చెల్లిస్తోందన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు నెలకు రూ.13650 వేతనం అందజేయగా, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు టీచర్లకు రూ.7800 చెల్లిస్తున్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నాం

**అనంతపురం, సెప్టెంబర్ 13 :**

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ యం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, డీపీఓ ప్రభాకర్ రావు, డిఈఓ నాగరాజు, డిఎల్డివో ఓబులమ్మ, డిఐఓ యుగంధర్, మున్సిపల్ కమిషనర్ లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నాం : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి వివరించారు. ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా సెప్టెంబర్ 30వ తేదీ నుంచి పక్కాగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందస్తు యాక్టివిటీలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకోసం అంగన్వాడీలు, ఏఎన్ఎంలు, సిహెచ్వోలు, పంచాయతీ సెక్రటరీలు, పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు గ్రామస్థాయిలో మొదలుపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం కింద ప్రజలకు అవగాహన కల్పించేందుకు కోసం ముందస్తు యాక్టివిటీలు చేపడుతున్నామని, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులను, ఎన్సిసి విద్యార్థులను ఇందులో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపెయిన్ లో భాగంగా ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రుల గురించి, ఆరోగ్యశ్రీ సేవలు, మెడికల్ ట్రీట్మెంట్, మందులు, వైద్య సేవల గురించి, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు.

**ఇంటింటి క్యాంపెయిన్ చేపట్టాలి :**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద ఇంటింటి క్యాంపెయిన్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా వాలంటీర్లు రెండుసార్లు ఇంటింటి క్యాంపెయిన్ చేపట్టాలని, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు ఒకసారి ఇంటింటికి వెళ్లాలని, 100 శాతం పూర్తిస్థాయిలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఇంటింటి క్యాంపెయిన్ లో ప్రతి ఒక్క పౌరుడి హెల్త్ కేస్ రికార్డు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణపై గ్రామస్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలని, ఇంటింటి క్యాంపెయిన్ వెళ్లే సమయంలో వారికి తెలియజేయాలన్నారు. మండల, మున్సిపల్ స్థాయిలో ఏర్పాటుచేసే టీమ్ లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు కలిసికట్టుగా క్యాంపెయిన్ కు వెళ్లాలన్నారు. ఆరోగ్యశ్రీ ఎంపానల్మెంట్ ఆసుపత్రుల గురించి ప్రజలకు తెలియజేయాలని, ఏఎన్ఎంలకు, సిహెచ్సిలు, వాలంటీర్లకు ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణకోసం అవసరమైన మందులు, టెస్టింగ్ కిట్స్, అందుబాటులో ఉంచాలని, డాక్టర్లు ఎంతమంది ఉన్నారో చూసుకొని అవసరమైన వారిని క్యాంపులకు కేటాయించాలని, గ్రామంలో క్యాంపు నిర్వహణ కోసం అవసరమైన స్థలాన్ని జాగ్రత్తగా ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వాలంటీర్లు, ఏఎన్ఎంలు క్యాంపెయిన్ చేసేటప్పుడు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పరిశీలన చేయాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

# ఇవాళ్టి నుంచి ఆర్ఎస్ఎస్ సమావేశాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అఖిల భారత సమన్వయ కమిటీ మూడు రోజుల సమావేశం గురువారం నుంచి పూణెలో ప్రారంభం కానుంది. ఈ సమావేశానికి సర్‌సంఘ్‌చాలక్ మోహన్ భగవత్, సహ సర్కార్యవా దత్తాత్రేయ హోసబాలే, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఆర్గనైజేషన్ మంత్రి బీఎల్ సంతోష్‌తో సహా 36 సంఘ్ విభాగంలోని సంస్థలకు చెందిన 266 మంది అధికారులు హాజరవుతారు. ఈ సమావేశంలో రామమందిరం సహా దేశానికి, సమాజానికి సంబంధించిన అంశాలపై చర్చిస్తారు. ఆర్ఎస్ఎస్ కు చెందన ప్రతి సంస్థ తన పని గురించి సమాచారాన్ని ఇవ్వడంతోపాటు భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించనుంది. బుధవారం జరిగిన సమన్వయ సమావేశానికి సంబంధించి ఆర్ఎస్ఎస్ ఆల్ ఇండియా పబ్లిసిటీ చీఫ్ సునీల్ అంబేకర్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ గత కొన్నేళ్లుగా సమాజంలో చురుగ్గా పనిచేస్తోందని, సంఘ్ వాలంటీర్లు తమ శాఖల ద్వారా దేశానికి నిరంతరం సేవలందిస్తున్నారని తెలిపారు. సంఘ్ వాలంటీర్లు శాఖలో పని చేయడంతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నారు. సెప్టెంబరు 14 నుంచి 16 వరకు పూణెలో 36 సంఘ్ ప్రేరేపిత సంస్థల సమన్వయ సమావేశం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశం సర్ పరశురాంభౌ కళాశాల క్యాంపస్‌లో జరగనుంది. చివరిసారి ఈ సమావేశం ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జరిగింది. ఈ సమావేశంలో సర్‌సంఘచాలక్ మోహన్ భగవత్, సహ సర్కార్యవా దత్తాత్రేయ హోసబాలే, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీజేపీ ఆర్గనైజేషన్ మంత్రి బీఎల్ సంతోష్‌తోపాటు మొత్తం 266 మంది అధికారులు, 36 సంస్థల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. వీహెచ్‌పీ అలోక్‌కుమార్, మిలింద్ పరాండే, మజుదార్ సంఘ్, ఏబీవీపీ, సంస్కార్ భారతి, కిసాన్ సంఘ్, వనవాసి ఆశ్రమం తదితర సంఘ్ ప్రేరేపిత సంస్థల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఇతర నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో అన్ని సంస్థల అధికారులు తమ అనుభవాలను పంచుకుంటారని ఆయన వివరించారు. ఈ సంస్థలు చాలా సంవత్సరాలుగా సామాజిక జీవితంలో చురుకుగా ఉంటూ తమ తమ రంగాలలో ముఖ్యమైన పనులు చేస్తూ తమ స్థానాన్ని సంపాదించుకున్నాయి. రామమందిరం సహా ప్రస్తుత సమస్యలపై కూడా సమావేశంలో చర్చ.. ఆర్ఎస్ఎస్ ఆధీనంలో ఈ సంస్థలు తమ ప్రాంతంలో ఎలాంటి పని చేశాయని, భవిష్యత్తు కోసం ఏం ఆలోచిస్తున్నారన్న రిపోర్ట్ ఇవ్వనున్నారు. దీనికి సంబంధించిన అనేక విషయాలను పంచుకుంటారు. దీనిలో భాగంగా దేశంలో మహిళా సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు పేర్కొన్నారు. మహిళా సాధికారత, సామాజిక జీవితంలో వారి భాగస్వామ్యాన్ని ఎలా పెంచాలి. భారతీయ దృక్కోణంలో మహిళల గురించి ఆలోచన.. వారికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. దేశంలో సైద్ధాంతిక సమస్యలు వస్తూనే ఉన్నాయని అన్నారు. ప్రాథమిక మతం, సంస్కృతి, గతం, వర్తమానం, భవిష్యత్తుకు సంబంధించిన అనేక అంశాలు వస్తాయన్నారు. దేశంలో భిన్నమైన అభిప్రాయాలు ఉండవచ్చు. సత్యం, వాస్తవాల ఆధారంగా చర్చ జరగాలి. సంఘ్, సంఘ్ ప్రేరేపిత సంస్థల నుంచి పట్టుదల ఉంది. వాటిపై చర్చ ఉంటుంది.సామాజిక మార్పు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని తెలిపారు. జీవిత విలువలతో కుటుంబం నడవాలి. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి చర్చ ఉంటుంది, కానీ ఈ సమావేశంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకోరు. ఎందుకంటే ఈ సమావేశం కార్యనిర్వాహక సదస్సులో జరుగుతుంది .అన్ని సంస్థలు తమ కార్యవర్గ సమావేశంలో పాల్గొంటాయి. నవంబర్‌లో భుజ్‌లో ఆర్ఎస్ఎస్ కార్యవర్గ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో విధానపరమైన అంశాలపై నిర్ణయం తీసుకోనున్నట్లు ఆర్ఎస్ఎస్ ఓ ప్రకటనలో తెలిపింది.

## వరసిద్ధి వినాయకుడి ఆదాయం లెక్కింపు

**చిత్తూరు**
కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామికి హుండీ ద్వారా రూ. 1, 19, 57, 630 లభించినట్లు పాలక మండలి చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశు వెల్లడించారు.
బుధవారం ఆలయ ఆస్థాన మండపంలో స్వామి కానుకలను చైర్మన్, ఈవో పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది లెక్కించారు. ఈ లెక్కింపులో 23 గ్రాముల బంగారు, ఒక కేజీ 120 గ్రాముల వెండి, 535 యూఏఎస్ సిఏ, 15 ఆస్ట్రేలియా, 33 సింగపూర్ డాలర్లు, 105 మలేసియా రింగిట్స్, 5 ఇంగ్లాండు పౌండ్స్ లభించాయి. గో సంరక్షణ హుండీ ద్వారా రూ. 6080 లభించినట్లు వారు తెలిపారు. ఆలయానికి ఈ ఆదాయం పూర్తిగా 16 రోజులలో లభించినట్లు వారు తెలిపారు. ఈ లెక్కింపులో డీఈవో వెంకట సుబ్బయ్య, ఏఈవోలు ఎస్వీ కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరి, హరిమాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు నకిలీ విలేఖర్లు అరెస్టు

**మెదక్**
వివిధ ఛానళ్లు, దినపత్రికల ఐడీ కార్డులు పెట్టుకుని విలేఖరులమంటూ బ్లాక్ మెయిల్ కి పాల్పడుతున్న ఐదు గురు పోలీసులు అరెస్టు చేసారు. నార్సింగి మండల కేంద్రంలో రైస్ మిల్ యజమానులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఐదుగురు నకిలీ విలేకరులను అరెస్టు చేసారు. వారినుంచి రెండు కార్లు, ఎనిమిది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసారు.

## మున్నేరులో గుర్తు తెలియని శవం

**ఖమ్మం**
ఖమ్మం రూరల్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం మున్నేరు వాగులో కొట్టుకువచ్చింది. మున్నేరు వరద తగ్గడంతో పడమటి తండా పంచాయితీ జాన్ బాద్ తండా దగ్గర శవం ఒడ్డుకు చేరింది. గొనేసంచిలో శవాన్ని గుర్తించిన స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారమందించారు. శవం కాళ్ళు చేతులు కట్టి గోనెసంచిలో మూటకట్టి వేశారని పోలీసులు వెల్లడించారు. శవం పురుగులు పట్టడంతో అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇచ్చారు. అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శవాన్ని బయటకు తీసారు. శరీరంపై గాయాలు ఉండడంతో హత్య చేసి మున్నేరు లో వేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**నెల్లూరు**
నెల్లూరు జిల్లా కావలి సమీపం లో ఆటో ని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఘటనలో ఒకరు మృతి చెందాగా నలుగురికి గాయాలు అయ్యాయి. మృతుడు ఆలుమూరుకు చెందిన నాగేశ్వర్ రావు గా గుర్తించారు. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సుమారు 500 మంది భక్తులు ఆదివారం తిరుమల కు సైకిల్ యాత్రగా బయలుదేరారు. వీరు కావలి సమీపం లోని బుడంగుంట వద్ద జాతీయ రహదారిపై వెళుతుండగా బుధవారం ఉదయం భక్తులకు సహాయంగా వెళుతున్న ఆటోను గుర్తుతెలియని వాహనం కావలి సమీపంలోని బుడం గుంట దగ్గర ఢీ కొన్నది . ఈ ప్రమాదంలో ఆలుమూరుకు చెందిన నాగేశ్వర్ రావు అనే వ్యక్తి మృతి చెందాడు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం కావలి ఆసుపత్రికి తరలించారు

## టీడీపీ నేతల సాముహిక నిరాహార దీక్షలు

**మచిలీపట్నం**
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాదు, సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, తెదేపా కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నేత బుల్లయ్య ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పాయం



**మణుగూరు**
మణుగూరు మండలం కూనవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నేత పూనెం బుల్లయ్య కు కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలు విరిగింది. బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు బుల్లయ్య నివాసానికి వెళ్లి అయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఉప సర్పంచ్ వీరంకి వెంకట్రావు గౌడ్, సుబ్బరెడ్డి, పాతురి వెంకన్న, బల్లెం సురేష్, అబ్దుల్లా, మైబూబ్ పాష, తమ్మిశెట్టి సాంబ, బడిష నాగేష్, కారం నాగేంద్రబాబు, పొనగంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# కాలి నడక మార్గంలో ఎలివేటెడ్ ఫుట్‌పాత్

**తిరుమల, సెప్టెంబర్ 13:**

తిరుమలలో కాలి నడక మార్గంలో కొండపైకి వెళ్లే భక్తులకు జంతువుల నుంచి ముప్పు లేకుండా ఉండేలా ప్రత్యామ్నయాలను టీటీడీ పరిశీలిస్తోంది. అలిపిరి-తిరుమల నడకమార్గంలో భక్తుల కోసం ఎలివేటెడ్ ఫుట్‌పాత్ నిర్మాణం గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో జంతువులు సులభంగా నడకదారిని దాటేందుకు ఓవర్ పాస్‌ల నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని ఏపీ ప్రిన్సిపల్ సీసీఎఫ్‌వో వై.మధుసూదన్‌రెడ్డి తెలిపారు.ప్రస్తుతం తిరుమల శ్రీవారిని చేరుకోడానికి రెండు నడక మార్గాలు ఉన్నాయి.వీటిలో ఒకటి 7.2 కిలోమీటర్ల దూరంతో 3550 మెట్లతో ఉన్న అలిపిరి మెట్ల మార్గం ఒకటి రెండోది 2.1కిలోమీటర్ల దూరంతో 2650 మెట్లతో ఉన్న శ్రీవారి మెట్టు మార్గం.. రెండు నడక దారుల్లో ఇనుప కంచె వేయాలని ఇటీవల కాలంలో డిమాండ్ వస్తోంది.ఆగష్టు 11న నెల్లూరు జిల్లాకు చెందిన లక్షితపై చిరుత దాడి చేసి చంపేసిన తర్వాత అటవీ శాఖ మెట్ల మార్గానికి సమీపంలో నాలుగు చిరుతల్ని బోనుల్లో బంధించింది. మరికొన్ని చిరుతలు మెట్ల మార్గానికి సమీపంలో సంచరిస్తున్నట్లు గుర్తించి వాటిని కూడా బంధించేందుకు ప్రయత్నిస్తోందిమరోవైపు వన్యప్రాణుల నుంచి శాశ్వతంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు ప్రత్యామ్నయాలను టీటీడీ పరిశీలిస్తోంది. శేషాచలం కొండల్లో విస్తరించిన తిరుమల రక్షిత అభయారణ్యంలో 8వేల ఎకరాలు మాత్రమే టీటీడీ పరిధి ఉంది. జంతువుల ఫ్రీ పాసింగ్ ఏరియాలో కంచె నిర్మాణం చేపట్టాలనే చర్చనీయాంశంగా మారింది.ఈ నేపథ్యంలో వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలనే దానిపై సర్వే నిర్వహించడానికి కేంద్ర అటవీ శాఖకు, వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియాకు టీటీడీ ప్రతిపాదనలు పంపింది. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ వైల్డ్ లైఫ్‌లకు కూడా ఈ ప్రతిపాదనలు చేసింది. తిరుమల కొండల్లో ఎలాంటి చర్యలు చేపట్టాలన్న కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందిటీటీడీ అనుమతి కోరినే నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు సర్వే కోసం అధ్యయనం ప్రారంభించారు. నడక మార్గంలో 'రెండున్నర నెలల క్రితం ఓ బాలుడిపై దాడి, ఆపై చిరుత దాడిలో బాలిక మృతి నేపథ్యంలో అలిపిరి నడకదారిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి తరహాలో ఎలివేటెడ్ ఫుట్‌పాత్ నిర్మాణంతో పాటు ఇతర ప్రత్యామ్నయాలు పరిశీలిస్తున్నారు. జంతువులు నడకదారిలో అటూ ఇటూ స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా యానిమల్ ఓవర్ పాస్ నిర్మాణం సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడానికి వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, డబ్ల్యూడబ్ల్యూఎఫ్, హైదరాబాద్‌కు చెందిన ఐటీ కోర్ సంస్థ, తితిదే, అటవీశాఖ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.నడకదారి ఇరువైపులా10 నుంచి 20 మీటర్ల పరిధిలో చెట్ల తొలగిస్తే జంతువు వచ్చినా భక్తులు గుర్తించి తప్పించుకునే అవకాశం ఉంది. దీనిని కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారుతితిదే, అటవీశాఖ ఆధ్వర్యంలో 500 కెమెరాలతో రియల్ టైమ్ వైల్డ్‌లైఫ్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం నడకదారిలో 130 మంది పనిచేస్తున్నారు. వీరి సంఖ్య పెంచుతామని చెప్పారు. పట్టుకున్న అయిదు చిరుతలతో పాటు మరో అయిదు చిరుతల జాడ గుర్తించినట్లు తెలిపారు.అందులో రెండు శ్రీవారి మెట్టు, ఈవో క్యాంప్ కార్యాలయం వద్ద, మూడు అలిపిరి కాలిబాటలో ఉన్నాయని వివరించారు. లక్షితను చంపిన చిరుత డీఎన్ఏ రిపోర్టు వచ్చాక ఆ చిరుతను జూలోనే ఉంచి మిగిలిన వాటిని 300-400 కి.మీ. దూరంలో విడిచి పెడతాం. ఘాట్ రోడ్లలో గుంపులుగా ద్విచక్ర వాహనాలు అనుమతించడంపై తితిదే ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

# పురందరేశ్వరి తీరుపై అసంతృప్తి

**విజయవాడ, సెప్టెంబర్ 13:**

ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిపై మొదటి నుంచి పార్టీలో ఉన్న బీజేపీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. పార్టీ తరఫున ఒక్కరూ మాట్లాడటం లేదు. సోము వీర్రాజు దగ్గర్నుంచి కొత్తగా చేరిన కిరణ్ కుమార్ రెడ్డి వరకూ చాలా మంది కీలక నేతలు ఉన్నా.. అందరూ సైలెంట్ గా ఉంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చొరవ తీసుకోవడం లేదు. పూర్తి స్థాయిలో వారు సైలెంట్ గా ఉండటంతో.. బీజేపీ క్యాడర్ గందరగోళంలో పడిపోయింది. ఏపీ బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సోము వీర్రాజును హఠాత్తుగా తొలగించి పురందేశ్వరిని అధ్యక్షురాలిగా నియమించారు. పురందేశ్వరి జాతీయ రాజకీయాల్లోనే ఎక్కువగా ఉన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో పరిమితంగానే ఉన్నారు. ఆమెను రాష్ట్ర అధ్యక్షురాలిగా చేస్తారని ఎవరూ అనుకోలేదు. హైకమాండ్ ఏం సమీకరణాలు చూసిందో కానీ ఆమెకు బాధ్యతలు అప్పగించారు. కార్యవర్గాన్ని నియమించే వరకూ కాస్త యాక్టివ్ గానే ఉన్న పార్టీ ఆ తర్వాత ఒక్క సారిగా సైలెంట్ అయిపోయింది. చాలా మంది సీనియర్ నేతలు.. పార్టీ కోసం తమ వాయిస్ ను మీడియాలో వినిపించేవారు కామ్ అయిపోయారు. పురందేశ్వరి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారన్న అసంతృప్తి వారిలో ఉందని చెబుతున్నారు. ఏపీ రాజకీయాల్లో యాక్టివ్ గా ఉండే జీవీఎల్ నరసింహారావు కూడా ఇటీవలి కాలంలో నోరు మెదపడం లేదు. . ఆయన కూడా పురందేశ్వరి తీరుపై సంతృప్తిగా లేరని బీజేపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. జనసేన పార్టీ బీజేపీతో అధికారిక పొత్తులో ఉంది. ఇటీవల పరిస్థితులు కాస్త మెరుగుపడినట్లుగా కనిపించాయి. బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కూడా మిత్రుడేనని కలిసి మాట్లాడతామని ప్రకటించారు. తర్వాత జనసేన పార్టీ.. బీజేపీ నిర్వహించిన ధర్నాల్లో పాల్గొన్నారు. ఇక జనసేన, బీజేపీ కలిసి ఉద్యమాలు చేస్తాయనుకున్నారు. కానీ హఠాత్తుగా చంద్రబాబు అరెస్ట్ తర్వాత పరిణామాలు మారిపోయాయి. చంద్రబాబు అరెస్టును బీజేపీ వ్యతిరేకించింది. జనసేన ఇంకా తీవ్రంగా స్పందించింది. అయితే అదే రోజు పవన్ కల్యాణ్ ఏపీలోకి రాకుండా పోలీసులు అడ్డుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కానీ బీజేపీ వైపు నుంచి పవన్ కు ఎలాంటి మద్దతు రాలేదు. తర్వాతి రోజు .. పవన్ ఏపీకి రావాలంటే పాస్ పోర్టు అక్కర్లేదని ఓ వాక్యంతో పురందేశ్వరి సపోర్ట్ చేశారు. చంద్రబాబు అరెస్ట్ అయినప్పుడు వెంటనే స్పందించి.. పవన్ ను అరెస్ట్ చేస్తే పది గంటల తర్వాతా స్పందించడం మద్దతు పలకడంలాగా లేదని.. జనసేన వర్గీయులు కూడా సోషల్ మీడియాలో బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీతో బీజేపీ పొత్తు పెట్టుకుంటుందా లేదా అన్నది చర్చనీయాంశం ఉంది. ఈ అంశంపై ఢిల్లీలో చర్చలు జరుగుతున్నాయి. కానీ క్లారిటీ లేదు. వైసీపీ కూడా బీజేపీకి బాగా దగ్గరగా ఉంది. వైసీపీని బీజేపీ దూరం చేసుకుని.. టీడీపీకి దగ్గరవుతుందా లేదా అనే సందేహం ఉంది. అయితే ఖచ్చితంగా టీడీపీతో పొత్తు పెట్టుకునే ఆలోచనతోనే పురందేశ్వరి నిర్ణయాలు తీసుకుంటున్నారని బీజేపీ సంప్రదాయ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లుగా చెబుతున్నారు. చంద్రబాబు అరెస్టుపై పురందేశ్వరి మాత్రం ఖండించారు ఇంకెవరూ మాట్లాడలేదు. అయితే ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి చంద్రబాబు అరెస్టును ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ బీజేపీకి ఆపాదించే ప్రయత్నం చేస్తే సోషల్ మీడియాలో ఖండించారు. కానీ అదే ట్వీట్‌లో… మీరు అవినీతి పరులపైవే ఉంటారా అని కూడా సెటైర్ వేశారు. దీని ద్వారా సంప్రదాయ బీజేపీ నేతలకు.. అరెస్టు విషయంలో చంద్రబాబుకు మద్దతిచ్చేందుకు సిద్ధంగా లేరన్న వాదన వినిపిస్తోంది. అంతిమంగా ఈ వ్యవహారం ఏపీ బీజేపీలో తీవ్ర చర్చకు కారణం అవుతోంది. ఇప్పటికే హైకమాండ్‌కు కొంత మంది నేతలు తమ అసంతృప్తివి వ్యక్తం చేశారని చెబుతున్నారు.

# బాబుపై మరిన్ని కేసులు దిశగా...

**విజయవాడ, సెప్టెంబర్ 13:**

స్కిల్? డెవలప్?మెంటు కేసుతోపాటు చంద్రబాబుపై మరో ఆరేడు ప్రాసిక్యూషన్లు ఉన్నాయని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. సీఐడీ ఇప్పటికే అమరావతి రింగు రోడ్డు, పుంగనూరు గొడవలపై ఎఫ్?ఐఆర్?లు సిద్ధం చేస్తోంది. ఒక కేసులో బెయిలొచ్చినా మిగతా కేసులతో చంద్రబాబు, మరికొందరు కీలక నేతలను ఎన్నికలదాకా జైల్లో ఉంచాలని అధికార పార్టీ ఎత్తుగడలు వేస్తోంది. ఇక నుంచి ఎలా ముందుకు పోవాలనే అంశంపై సీఎం జగన్? పార్టీ నేతలు, ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. వైసీపీ వ్యూహాన్ని చంద్రబాబు ఎలా ఎదుర్కొంటారనేది అటు పార్టీ శ్రేణులతోపాటు ఇటు ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.నటుడు నందమూరి బాలకృష్ణ పార్టీకి సారథ్యం వహించగలరా.. ఏమేరకు మైలేజీ వస్తుందనే అంశంపై పార్టీ సీనియర్లు తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్? స్థాపించిన తెలుగు దేశం పార్టీ ఇప్పుడు పుట్టెడు కష్టాల్లో ఉంది. ఈ సమయంలో కుటుంబమంతా ఏకమవుతుందా కాదా అనే ప్రశ్న పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. జూనియర్? ఎన్టీఆర్? దూరంగా ఉన్నారు. దగ్గుబాటి పురందేశ్వరి టీడీపీని దెబ్బ కొట్టాలనుకునే బీజేపీ బాధ్యతల్లో ఉన్నారు. బీజేపీలో ఆమె తప్ప మరెవ్వరూ చంద్రబాబు అరెస్టును ఖండించలేదు. ఇలాంటి సమయంలో ఎన్టీఆర్? ఆశయాల సాధన కోసం జూనియర్ ఎన్టీఆర్?, పురందేశ్వరి చంద్రబాబుకు అండగా నిలుస్తారా లేదా అని తెలుగు తమ్ముళ్లలో జోరుగా చర్చలు సాగుతున్నాయి.మరికొందరు టీడీపీ కీలక నేతల్ని వైసీపీ సర్కారు టార్గెట్? చేసి జైల్లో పెడితే ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలనే ఆందోళన పార్టీ క్యాడర్?లో నెలకొంది. ఎవరెవరిని కేసులలో ఇరికించి జైలుపాలు చేస్తారనే అంశంపై చర్చోపచర్చలు కొనసాగుతున్నాయి. కలిసొచ్చే పార్టీలతో ఉమ్మడి అవగాహనతో పనిచేయాలని పార్టీ నేతలు ఆలోచిస్తున్నారు.బీజేపీతో పొత్తులో ఉన్న జనసేనాని పవన్? కల్యాణ్..? టీడీపీ అధినేతకు మద్దతుగా నిలిచారు. అండగా ఉంటామని సీపీఐ భరోసా ఇస్తోంది. చంద్రబాబు అరెస్టును ఖండించినా సీపీఎం తన వైఖరిని వెల్లడించలేదు. వామపక్షాలు ఓ వైపు ఇండియా కూటమిలో ఉన్నాయి. అందువల్ల కాంగ్రెస్?తో కలిసి పనిచేయాల్సి వస్తుంది. ఇన్ని చిక్కుముడుల మధ్య చంద్రబాబు ఓ నిర్ణయానికి రావాల్సి ఉంటుంది. అటు ఎన్డీయేలో భాగస్వామి కాక.. ఇటు ఇండియా కూటమికి దూరంగా ఉన్నందునే ఈ దుస్థితి దాపురించినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో చంద్రబాబు ఎలా ముందుకెళ్తారనేది సర్వత్రా చర్చనీయాంశమైంది.

## పోలీసుల చేతికి అంతరాష్ట్ర ఘరానా ముఠా

**వరంగల్**
నాలుగు రాష్ట్రాలను కుదిపేసిన అంతరాష్ట్ర ఘరానా ముఠా ను వరంగల్ పోలీసులు పట్టుకున్నారు. వరంగల్ లో వరుస చోరీలను ఛేదించారు.
పలు అపార్ట్ మెంట్ లలో ఈ అంతర్ రాష్ట్ర దొంగల ముఠా చోరిలకు పాల్పడింది. 24 గంటల్లోనే దొంగలను వరంగల్ పోలీసులు పట్టుకున్నారు. నలుగురు ముఠా సభ్యులు. పోలీసుల అదుపులో వున్నారు. కార్ నంబర్, సిసి కెమెరాల ఆధారంగా అనుమానితులను పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. దొంగలను పట్టుకోవడంలో టోల్ గేట్లు కీలకంగా మారాయి. నాలుగు రాష్ట్రాల్లో దోచుకున్న బంగారం రికవరీ చేపారు. తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో వరుస చోరీలు చేసినట్లు నిర్ధారించారు.వరంగల్ పోలీసులు, ఏపీ పోలీసుల సహాయంతో చేజ్ చేసి పట్టుకున్నారు.

## ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి హరీష్ రావు

**సిద్ధిపేట**
సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోట్లపల్లి గ్రామంలో సీతారామ చంద్ర స్వామి ఆలయంలో రాష్ట్ర మంత్రి హరీశ్ రావు బుధవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు బోయినిపల్లి వినోద్, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్, జెడ్పీ చైర్మన్ రోజాశర్మలతో కలిసి సీతారామ ఆలయ పునర్నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసారు.

## వాయిదా పడిన చికోటి బీజేపీలో చేరిక

**హైదరాబాద్**
చికోటి ప్రవీణ్ బీజేపీలో చేరికపై నాట కీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. బీజేపీలోకి చేరడానికి పెద్ద సంఖ్యలో అభిమానులతో కలిసి కర్మన్ ఘాట్ నుంచి నాంపల్లి వరకు చికోటి భారీగా ర్యాలీగా వెళ్లారు. కానీ చివరి నిముషంలో బీజేపీలో చేరికకు ప్రవీణ్కు బ్రేకులు పడ్డాయి.దీక్ష కారణంగా సీనియ ర్లు అందుబాటులో లేరని బీజేపీ కార్యాలయం సిబ్బంది చెప్పడంతో ఆయన నిరాశగా వెనుది రిగారు.ఈ సంద ర్భంగా మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ పట్ల అభి మా నంతో వచ్చానన్న చికోటి.. మిస్ కమ్యూనికేషన్ ఉండొచ్చన్నారు. జాతీయ నేతలతో మాట్లాడి భవిష్య త్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

## టీడీపీ అందోళన

**విశాఖపట్నం**

చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండి స్తూ విశాఖలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగారు. ర్యాలీకి సిద్ధమై జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్దకు వెళ్లిన నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. అనుమతి లేదంటూ కార్యకర్తలను నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులకు తెలుగుదేశం నేతలకు మధ్య తోపులా ట జరిగింది. టీడీపీ నేతల పట్ల పోలీ సులు వ్యవహరించిన తీరుకు నిరసన గా పలువురు నేతలు టీడీపీ కార్యాల యంలోనే దీక్షకు దిగారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదులు చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు తమకు లేదా అంటూ టీడీపీ కార్య కర్తలు, నేతలు పోలీసులను ప్రశ్నిం చారు.రోడ్డుపై బైఠాయించిన వారిని పోలీసులు బలవంతంగా ఎత్తుకుని వెళ్లి వ్యానులో ఎక్కించి స్టేషన్కు తరలించారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో రసాభస

**ఖమ్మం**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జరిగిన సత్తుపల్లి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో గందరగోళం నెలకొంది. మానవతారాయ్ వర్గం మట్టా దయానంద్ వర్గం పోటాపోటీ నినాదాలు చేసుకున్నాయి. ఒకరికి ఒకరు కుర్చీలు విసురుకోవడంతో కార్యకర్తలకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ నేపథ్యంలో ముఖ్య అతిథిగా వచ్చిన కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి సమావేశంనుంచి వెళ్లిపోయారు.

## చైన్ స్నాచర్ కు దేహశుద్ధి

**విశాఖపట్నం**

భీమిలి నియోజకవర్గం, పద్మనాభం మండలం, మజ్జివలస గ్రామంలో చైన్ స్నాచింగ్ జరిగింది. బాధితురాలు అరుపులు కేకలె వేయడంతో స్థానికులు అప్రమత్తయచ్యారు. చివరకు చైన్ స్నాచర్ ను పట్టుకొని దేహశుద్ది చేసారు. చివరకు పద్మనాభం పోలీసులకు అప్పగించారు.

## చంద్రబాబుకు మద్దతుగా నిరసన

**హైదరాబాద్**

గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద చంద్రబాబుకు మద్దతుగా ఐటీ ఉద్యోగులు నిరసనకు దిగారు. బుధవారం మధ్యాహ్నం విప్రో సర్కిల్ వద్ద ఐటీ ఉద్యోగులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబుకు సంఘీభావం ప్రకటిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 'ఐయాం విత్ సీబీఎన్' పేరుతో మెయిల్స్, సోషల్ మీడియా ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఇన్విటేషన్ షేర్ అయింది. రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ కుట్రలో చంద్రబాబు బాధితుడు. ఈ సంక్షోభ సమయంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు చంద్రబాబుకు సంఘీభావం ప్రకటించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది' అంటూ దీనికి సంబంధించిన పోస్టర్ లో పేర్కొన్నారు..

# ఏపీలో 27 లక్షల దొంగ ఓట్లు

**విజయవాడ, సెప్టెంబర్ 13:**

ఏపీలో మరోసారి దొంగ ఓట్ల కలకలం రేగింది. ఒకే ఇంటి నెంబర్ , జీరో ఇంటి నెంబర్ పై పెద్ద సంఖ్యలో ఓట్లు నమోదు అయ్యాయని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు ఏపీలో భారీగా దొంగ ఓట్లు ఉన్నాయని జూన్ లో ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎంపీ రఘురామ లేఖకు బదులిచ్చింది. దొంగ ఓట్ల తొలగింపునకు చర్యలు చేపట్టామని ఈసీ తెలిపింది. ఏపీలో 27,13,443 దొంగ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని ఎన్నికల సంఘం వెల్లడించింది. జీరో ఇంటి నెంబర్ తో 2,51,767 ఓట్లు ఉన్నాయని, ఒకే డోర్ నెంబరుపై పది అంతకు మించి ఓట్లు ఉన్న ఇండ్లు 1,57,939 అని ఎన్నికల సంఘం తెలిపింది. ఒకే డోర్ నెంబరు కలిగిన ఓట్లు 24,61,676 ఉన్నట్టు గుర్తించినట్లు ఈసీ పేర్కొంది.రానున్న ఎన్నికల నేపథ్యంలో భారీ స్థాయిలో దొంగ ఓట్లు నమోదు చేయిస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపించారు. అయితే దొంగ ఓట్లు టీడీపీ హయాంలోనే నమోదు చేశారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. దొంగ ఓట్లు విషయంపై టీడీపీ, వైసీపీ ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పోటాపోటీగా ఫిర్యాదులు చేశారు. బూత్ లెవల్ అధికారులతో ఓటర్ల జాబితాపై పరిశీలన చేపట్టింది ఎన్నికల సంఘం. దీంతో దొంగ ఓట్ల బాగోతం వెలుగుచూసింది. రాష్ట్రంలోని కొన్ని చోట్ల అధికారులపై ఎన్నికల సంఘం అధికారులు చర్యలు తీసుకున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 6 వేల దొంగ ఓట్లు చేర్పించారని టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం విచారణ చేపట్టి జిల్లా పరిషత్ సీఈవో భాస్కర్‌రెడ్డిని సస్పెండ్ చేసిందిఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల సంఖ్యలో 2019తో పోలిస్తే 5 లక్షలు పెరిగారు. 2024 ఎన్నికల నాటికి ఈ సంఖ్య మరింత పెరగొచ్చు. ఏపీ ముసాయిదా ఓటర్ల జాబితాను గత ఏడాది నవంబర్‌లో మీనా ప్రకటించారు. నవంబరు 9వ తేదీ నాటికి రాష్ట్రంలో 3,98,54,093 మంది ఓటర్లు ఉన్నారని ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు. రాష్ట్రంలో 2,01,34,621 మంది మహిళా ఓటర్లు ఉండగా 1,97,15,614 మంది పురుష ఓటర్లు ఉన్నారు. సర్వీసు ఓటర్ల సంఖ్య 68,115గా నమోదైంది. ట్రాన్స్ జెండర్ ఓటర్ల సంఖ్య 3858 మందిగా ఉంది. 18-19 ఏళ్ల వయసున్న ఓటర్ల సంఖ్య 68,115గా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కారణాలతో 10,52,326 మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు. చనిపోయిన వారి ఓట్లు 40,345 ఉండగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓట్లు 31,158గా ఉంది. అత్యధిక ఓటర్లతో మొదటి స్థానంలో 19,11,699 ఓట్లతో అనంతపురం నియోజకవర్గం ఉండగా, రెండో స్థానంలో 19,12,049 ఓట్లతో కర్నూలు నియోజకవర్గం, మూడో స్థానంలో 18,98,533 ఓట్లతో నెల్లూరు నియోజకవర్గంలో ఓటర్లు నమోదయ్యారు

# ఏపీలో ముందస్తు ఎన్నికలు

**విజయవాడ, సెప్టెంబర్ 13:**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ విషయంలో సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారని వైఎస్ఆర్‌సీపీ వర్గాలు భావిస్తున్నాయి. సీఎం జగన్ ఏ క్షణమైనా ఢిల్లీ వెళ్లే అవకశం ఉంది. ప్రధాని మోదీతో పాటు హోంమంత్రి అమిత్ షాలతోనూ సమావేశం అవుతారని చెబుతున్నారు. ఆ భేటీలో ముందస్తు ఎన్నికల అంశాన్ని చెప్పి.. అసెంబ్లీ రద్దు అంశం, తదుపరి ఎన్నికల నిర్వహణ అంశంపై స్పష్టత తీసుకోవాలని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. జమిలీ ఎన్నికలు అంటూ వస్తే డిసెంబర్ లో ఎన్నికలు జరుగుతాయని ఎక్కువ మంది భావిస్తున్నారు. సీఎం జగన్ కూడా ఈ దిశగానే కసరత్తు చేసుకుంటున్నారని అంటున్నారు. ప్రస్తుతం ఏపీలో ఉన్న పరిస్థితులతో వెంటనే ఎన్నికలకు వెళ్తే మంచి ఫలితాలు వస్తాయని నమ్ముకుంటున్నారు. అందుకే ఆయన ప్రిపరేషన్స్ ప్రారంభించాలని అనుకుంటున్నారు. ఈ నెల ఇరవయ్యే తేదీ లోపు అసెంబ్లీని సమావేశపర్చాల్సి ఉంది. ఆరేడు రోజుల పాటు అసెంబ్లీని సమావేశపర్చి .. వారం పాటు.. తాను చేసిన పనుల గురించి ప్రజెంటేషన్ ఇస్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. అంటే ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధి, సంక్షేమం మొత్తం ప్రజల ముందు పెడతారని అంటున్నారు. ఇది ఎన్నికలకు సన్నాహమేనని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఇప్పటికే పలు పథకాలకు బటన్స్ నొక్కాల్సి ఉంది. కానీ నెలాఖరు వచ్చే సరికి.. ఆర్బీఐ దగ్గర ఓవర్ డ్రాఫ్ట్ కు వెళ్తే తప్ప..జీతాలు , పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఆర్బీఐ దగ్గర ఐదున్నర నెలలు కూడా పూర్తి కాకుండానే నలభైవేల కోట్లకుపైగా అప్పు తెచ్చుకున్నారు. ఇది కేంద్రం ఇచ్చిన పరిమితులు దాటిపోయింది. ఆరు నెలలలో బడ్జెట్ అంచనాలంత అప్పు చేసేసినట్లవుతుంది. తర్వాత అప్పులు దొరకడం కూడా కష్టమన్న వాదన వినిపిస్తోంది. వచ్చే ఏడాది మార్చి వరకూ ఇలా నెట్టుకు రావడం కష్టమవుతుందని.. ఇప్పుడే ఎన్నికలకు వెళ్తే.. చాలా సమస్యలు పరిష్కారమవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే ముందస్తుకు వెళ్లాలంటే.. కేంద్రం సానుకూలత తప్పనిసరి. ఇప్పటికే ఐదు రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియకు ఈసీ సన్నాహాలు చేస్తోంది. కానీ ఎలా చూసినా ఏపీకి సంబంధించిన ప్రక్రియను అధికారికంగా ప్రారంభించలేరు. అసెంబ్లీ రద్దు అయిన తర్వాతనే ప్రారంభిస్తారు. కేంద్రం జమిలీ ఎన్నికలపై ఆలోచన చేస్తోంది. అదే ఆలోచన ఉంటే.. పార్లమెంట్ తో జరగాల్సిన రాష్ట్రం ఎన్నికలను ముందుకు జరిపేందుకు అంగీకరించదు. అంటే జగన్ అసెంబ్లీని రద్దు చేస్తే రాష్ట్రపతి పాలన విధిస్తారు కానీ ఎన్నికలు పెట్టారు. మొత్తం కేంద్రం అనుమతితోనే జగన్ మోహన్ రెడ్డి ముందస్తు ఎన్నికలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కాంగ్రెస్ లో ఆల్ ఈజ్ వెల్

**హైదరాబాద్, సెప్టెంబర్ 13:**

క్యాడర్ పుష్కలం. ఓటు బ్యాంకు కూడా అధికం.కానీ గత రెండు దఫాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టలేక పోయింది. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుం టున్నారని అనుకున్న సమయం లో తెలంగాణలో కాంగ్రెస్ ఈసారైనా పట్టు నిలుపుకోగలుగుతుందా? లేదా ఎప్పటిలాగే చతికలపడుతుందా? అన్నదే ప్రశ్న. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను ప్రజలు గౌరవిస్తారు. అండగా నిలవాలని భావిస్తారు.కానీ నేతల స్వయం కృతాపరాధంతోనే గత రెండు ఎన్నికల్లో అనేక సీట్లు చేజారి పోయాయి. కానీ ఈసారి అలాంటి అవకాశాలకు తావివ్వ కుండా ఎలాగైన పవర్ లోకి రావాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ నేతతో పాటు కార్యకర్తకూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ నేతల్లో ఐక్యత కూడా కనిపించడం శుభపరిణామంగా చెప్పాలి.కాంగ్రెస్ వైరస్ లాంటిదంటారు. దానికి చావులేదనేది రాజకీయంగా అందరూ ఒప్పుకునే వాస్తవం. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ కాంగ్రెస్ క్రమంగా పుంజుకుంటుంది. టిక్కెట్ల కోసం పోటీ పడటం చూస్తేనే అర్థమవుతుంది. 119 నియోజకవర్గాలకు వెయ్యికి పైగా దరఖాస్తులు కాంగ్రెస్ పార్టీకి అందాయంటే ఆశావహుల సంఖ్య ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అభ్యర్థులు ఎవరూ ఊరికే టిక్కెట్లు ఆశించరు. హస్తం గుర్తుపై పోటీ చేస్తే గెలుస్తామన్న నమ్మకంతో పాటు జనంలో ఉన్నవేవ్ ను కూడా వారు క్షేత్రస్థాయిలో పసిగడతారు. అప్పుడే టిక్కెట్ల కోసం పోటీ పెరుగుతుంది. రెండు సార్లు ఓటమి పాలయిన పార్టీ అయినప్పటికీ గాంధీభవన్ లో టిక్కెట్ ల కోసం జరిగిన జాతర చూసిన వారెవరికైనా కాంగ్రెస్ కు కొంత సానుకూల పరిస్థితులున్నాయని ఇట్టే గ్రహించవచ్చు.అందుకేనేమో కాంగ్రెస్ నేతలు ఈసారి ఐక్యతారాగంతో పనిచేస్తున్నారు. ఇప్పటి వరకూ అయితే ఎలాంటి గొడవలు లేవు. వీధినపడి విమర్శలు చేసుకోవడం లేదు. రేపు టిక్కెట్ల కేటాయింపు తర్వాత కూడా ఇదే పరిస్థితి ఉండి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా గెలుపు కోసం అందరూ కలసి పనిచేస్తే మాత్రం కొన్ని జిల్లాల్లో క్లీన్ స్వీప్ చేసే అవకాశాలు కూడా లేకపోలేదంటున్నారు. కరీంనగర్, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ వంటి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ఈసారి ఏకపక్ష విజయాలు సాధించే అవకాశాలున్నాయన్న సర్వేలు కూడా నేతల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. హైదరాబాద్ నగరంలో మాత్రం బలహీనంగానే కనడుతుంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కొంత పుంజుకోగలిగితే కాంగ్రెస్ పార్టీ ఈసారి అందలమెక్కడం ఖాయమన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇక్కడ మాత్రం? అయితే హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటి వరకూ ఫోకస్ పెట్టలేదు. నిజామాబాద్, మహబూబ్ నగర్, మెదక్, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లోనూ హస్తం పార్టీ ఇంకా వీక్ గానే కనపడుతుంది. అక్కడ పుంజుకోగలిగితేనే అధికారానికి చేరువవుతుంది. లేకుంటే మూడోసారి కూడా తెలంగాణలో అధికారంలోకి రావడం కష్టమేనన్నది విశ్లేషకుల అంచనా. టిక్కెట్లు ఖరారయిన తర్వాత ఎటువంటి వైరుధ్యాలు, విభేదాలు లేకుండా సమిష్టిగా పనిచేస్తే మాత్రం ఈసారి కొంత కాంగ్రెస్ కు ఛాన్స్ ఉంటుంది. లేకపోతే కేసీఆర్ హ్యాట్రిక్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నది కూడా అంతే వాస్తవం. మరి కాంగ్రెస్ నేతలు ఐక్యతతో పార్టీని గెలిపించుకుంటారా? లేదా ఎప్పటిలాగానే వీధినపడి పవర్ ను చేజేతులా చేజార్చుకుంటారా? అన్నది చూడాల్సి ఉంది

# ప్రశాంత్‌రెడ్డికి ఇంటి పోరు...

**నిజామాబాద్, సెప్టెంబర్ 13:**

రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇంటి పోరు తప్పేలా లేదు. బాల్కొండ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి ప్రశాంత్ రెడ్డిని బరిలో నిలుపుతూ సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన తరువాయి నియోజకవర్గంలో రాజకీయంగా మరింత వేడెక్కింది. ప్రధాన ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ఇతరులకు టికెట్లు ఇవ్వడం రాజకీయాల్లో సర్వసాధారణం. కానీ, రాబోయే ఎన్నికల్లో ప్రశాంత్ రెడ్డి కుటుంబ సభ్యుల మధ్యే పోటీ జరిగేలా పరిస్థితులు కనబడుతున్నాయి.తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ వేముల రాధిక రెడ్డి బాల్కొండ నియోజకవర్గం నుంచి మొన్నటి వరకు కాంగ్రెస్ టికెట్ ఆశించారు. ఆమె స్వయాన మంత్రి ప్రశాంత్ రెడ్డి సోదరి. తన చెల్లె రాధిక రెడ్డి బాల్కొండ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తే ఎవరో ఒకరే గెలిచే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే రాధికా రెడ్డి పోటీ చేయకుండా కుటుంబంలో చర్చలు జరిగినట్లు సమాచారం. అందుకు అనుగుణంగా రాధికా రెడ్డి కూడా ఇటీవల కాంగ్రెస్ అభ్యర్థిగా ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి దరఖాస్తు చేసుకోవడం గమనార్హం.అన్నకు లైన్ క్లియర్ చేసిందన్న ప్రచారం జరిగేలోపే ఈ సారి మేనత్త ఏలేటి అన్నపూర్ణమ్మ బాల్కొండ బరిలో ఉంటారన్న విషయం తెరపైకి వచ్చింది. ఏలేటి అన్నపూర్ణమ్మ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మేనత్త. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం తరఫున బరిలో నిలిచిన అన్నపూర్ణమ్మ సొంత అన్నను అంటే వేముల ప్రశాంత్ రెడ్డి తండ్రి వేముల సురేందర్ రెడ్డిని ఓడించి ఆర్మూర్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా కూడా పని చేశారు.ప్రస్తుతం అన్నపూర్ణమ్మ తనయుడు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ బీజేపీ ఇన్ చార్జిగా ఉన్నారు. ఆయన బీజేపీ టికెట్ ఆశించి నియోజకవర్గంలో జోరుగా పనులు చక్కబెడుతున్నారు. మొన్నటి వరకు బీఆర్ఎస్ కు బీజేపీయే ప్రత్యామ్నాయం అన్నట్లుగా అక్కడ రాజకీయం నడిచింది. కర్ణాటక ఎన్నికల ఫలితాలతో పాటు బీఎస్పీలో ఉన్న ముత్యాల సునీల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో నియోజకవర్గంలో పార్టీల బలబలాలు ఒక్కసారిగా మారిపోయాయి.అదే సమయంలో బీజేపీ నిర్వహించిన సర్వేలో ప్రస్తుత నియోజకవర్గ ఇన్ చార్జి మల్లికార్జున్ రెడ్డి కన్నా అతని తల్లి అన్నపూర్ణమ్మకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు తేలింది. మొన్నటి వరకు బాల్కొండ



నియోజకవర్గం నుంచి రాజకీయ ప్రత్యర్థులుగా బావ, బావమరుదులు మల్లికార్జున్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి మధ్య పోటీ ఉంటుందని అందరూ భావించారు. కానీ, మల్లికార్జున్ రెడ్డి పోటీలో ఉంటాడని అతడికి ప్రత్యామ్నాయంగా ఇతరులు బీజేపీలో చేరకుండా ఎంపీ అర్వింద్ అడ్డుకున్నారన్న చర్చ నడిచింది.తాజా సర్వే నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మను బాల్కొండ నుంచి అభ్యర్థిగా బరిలో ఉంచితే అల్లుడు ప్రశాంత్ రెడ్డిని ఓడించడం ఖాయమని బీజేపీ నాయకత్వం విశ్వసిస్తున్నట్లు సమాచారం. బాల్కొండ, ఆర్మూరు నియోజకవర్గంలో వేముల, ఏలేటి కుటుంబాలకు బంధుగణంతో పాటు పార్టీ కేడర్ బలంగా ఉంది. దీంతో అన్నపూర్ణమ్మ బరిలో ఉంచడం ఖాయమని బీజేపీలో చర్చ జరుగుతోంది. మొత్తంగా బీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ ఉంటే వేముల ప్రశాంత్ రెడ్డికి ఇంటిపోరు తప్పేలా కనిపించడం లేదు

# జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**పాత పెన్షన్ విధానాన్ని**

**పునరుద్ధరణ చేయాలి...**

**ఢిల్లీ లో పిలుపు**

**బద్వేలు**

దేశ విద్యా విధానానికి నష్టాన్ని చేకూర్చే జాతీయ విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయ హక్కుల్ని కాపాడే పాత పెన్షన్ ను పునర్దించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ యూనివర్సిటీ అండ్ కాలేజీ, టీచర్స్ ఆర్గనైజేషన్ మరియు జాయింట్ ఫోరమ్ ఫర్ మూవ్మెంట్ ఆన్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద పెద్దఎత్తున ధర్నా జరిగింది..కార్పొరేట్లకు లాభం చేకూర్చే ప్రైవేటీకరణకు దారి తీసే విద్య మొత్తం వ్యాపారమయం చేసే జాతీయ విద్యా విధానం వల్ల తీవ్ర నష్టమని, భవిష్యత్తులో కార్పొరేట్ల కు లాభాలు చేకూర్చే జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాల్సిందేనని ముక్త కంఠంతో దేశంలో ఉన్న అన్ని అధ్యాపక ,ఉపాధ్యాయ సంఘాలు వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఉద్యోగుల హక్కుగా ఉన్న పెన్షన్ ని బిక్షగా మార్చి ఈరోజు నూతన పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చి, ఉద్యోగుల హక్కుల్ని అందించేటువంటి విధానాన్ని రద్దు చేయాల్సిందేననిడిమాండ్ చేశారు. పెన్షన్లకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు






రకరకాల పేరు పెట్టినా ,పాత పెన్షన్ విధానానికి సాటి రావని, వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.గత ఆరు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలు పెర్మినెంట్ ఉద్యోగాలు పూర్తి చేయలేదని, కనుక వెంటనే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ మొత్తాన్ని పర్మినెంట్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉమ్మడి పరీక్షల విధానం పేరుతో రాష్ట్ర హక్కులను హరిస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం వైఖరిని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న రాజ్యాంగబద్ధ ఇవ్వాలని డిమాండ్ చేశారు..నీట్ లాంటి పరీక్షలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యను,యూనివర్సిటీలను,జాతిని ప్రవేటికరణ నుంచి రక్షించాలని డిమాండ్ చేశారు.

# వరుస కేసులతో టీడీపీ ఉక్కిరిబిక్కిరి

**విజయవాడ, సెప్టెంబర్ 13**

వరుస కేసులు, ఎదురుదెబ్బలతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది తెలుగుదేశం పార్టీ. ఒకవైపు కోర్టుల్లో చుక్కెదురు, ఇంకోవైపు వెంటాడుతోన్న కేసులతో అయోమయంలో పడింది. ఇక, బాబు కేసులో ఆల్రెడీ రెండు పిటిషన్లను కోర్టు కొట్టేయడంతో? సీఐడీ కస్టడీ పిటిషన్‌పై ఎలాంటి తీర్పు వస్తుందోనన్న టెన్షన్? తెలుగుదేశం నేతల్ని భయపెడుతోంది. మరి, ఇవాళ ఏం జరగబోతోంది?. కస్టడీ పిటిషన్‌పై తీర్పు ఎలా ఉండబోతోంది?.దెబ్బ మీద దెబ్బ, కేసుల మీద కేసులు, కోర్టుల్లో ఎదురుదెబ్బలు, ఇదీ చంద్రబాబు అరెస్ట్ తర్వాత తెలుగుదేశం పార్టీ ఎదుర్కొంటోన్న గడ్డు పరిస్థితులు. కాలం కలిసిరాకపోతే తాడే?పామై కరుస్తుందంటారు!. ఇప్పుడలాగే ఉంది బాబు అండ్ టీమ్ సిట్యువేషన్. ఎందుకంటే, స్కిల్ స్కామ్ కేసులో అన్నీ ఎదురుదెబ్బలే!. దేశంలోనే పేరుమోసిన టాప్ లాయర్‌ను రంగంలోకి దింపినా? ఒక్కటంటే ఒక్కటి కూడా కలిసిరావడం లేదు!. పిటిషన్ల మీద పిటిషన్లు వేసినా, హోరాహోరీ వాదనలు వినిపించినా ఊరట మాత్రం దొరకడమే లేదు!. రిమాండ్ రిజక్ట్ పిటిషన్, హౌస్ రిమాండ్ పిటిషన్లను ఏసీబీ కోర్టు కొట్టేయడంతో తీవ్ర నైరాశ్యంలో వెళ్లిపోయింది. అదే టైమ్‌లో బాబు అండ్ కోపై ముప్పేట దాడి చేస్తోంది వైసీపీ. నెక్స్ట్ టార్గెట్ వాళ్లేనంటూ హెచ్చరికలు పంపుతోంది!.చంద్రబాబు ఓ స్కిల్డ్ క్రిమినల్ అన్నారు విజయసాయిరెడ్డి. ఎంత పెద్ద స్కామ్ చేసినా చాలా నైపుణ్యంతో చేస్తారని, కానీ స్కిల్ స్కామ్‌లో మాత్రం అడ్డంగా దొరికిపోయారన్నారు. బాబు అరెస్ట్ అన్యాయం, అక్రమం అంటోన్న లోకేష్? తన తండ్రి నీతిమంతుడని చెప్పగలరా? అంటూ ప్రశ్నించారు విజయసాయి!. నెక్స్ట్ టార్గెట్ నారా లోకేషే అంటూ సంకేతాలిచ్చారు విజయసాయిరెడ్డి!. స్కిల్ స్కామ్‌లో లోకేష్ పాత్రపై దర్యాప్తు జరుగుతోందని, ఆధారాలు దొరికిన వెంటనే యాక్షన్ ఉంటుందని హెచ్చరికలు పంపారు.ఆల్రెడీ టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టై జైల్లో ఉన్నారు!. నెక్స్ట్ టార్గెట్ లోకేషేనని ఇప్పటికే సంకేతాలు ఇచ్చేశారు!. స్కిల్ స్కామ్‌తోపాటు చంద్రబాబు మెడపై మరో రెండు కేసులు వేలాడుతున్నాయ్!. ఇక లోకేష్‌ను కూడా స్కిల్ స్కామ్ కేసు చుట్టుముట్టబోతోంది!. తెలుగుదేశం నెంబర్ వన్, నెంబర్ టూ.. మాత్రమే కాదు, మెయిన్ లీడర్స్‌ను కూడా కేసులు చుట్టుముట్టే అవకాశం క్లియర్‌గా కనిపిస్తోంది!. లైన్‌లో అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు పేర్లు వినిపిస్తున్నాయ్!. దీనికి సంబంధించి మంత్రి దాడిశెట్టి రాజా కీలక వ్యాఖ్యలు కూడా చేశారు. త్వరలోనే ఈఎస్ఐ స్కామ్ తెరపైకి వస్తుందని, మాజీ మంత్రి యనమల అవినీతి లెక్కలు కూడా బయటికి వస్తాయన్నారు. చంద్రబాబుతోపాటు యనమల రామకృష్ణుడు కూడా జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయంటూ నెక్స్ట్ ఏం జరగబోతోందో సంకేతాలు ఇచ్చారు దాడిశెట్టి రాజా.వరుస ఎదురుదెబ్బలతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది తెలుగుదేశం. ఒకవైపు కోర్టుల్లో చుక్కెదురు, ఇంకోవైపు వెంటాడుతోన్న కేసులతో గందరగోళంలో పడింది. ఇక, బాబు కేసులో ఆల్రెడీ రెండు పిటిషన్లను కోర్టు కొట్టేయడంతో? సీఐడీ కస్టడీ పిటిషన్‌పై ఎలాంటి తీర్పు వస్తుందోనన్న టెన్షన్? తెలుగుదేశం నేతల్ని భయపెడుతోంది. మరి, ఇవాళ ఏం జరుగుతుందో చూడాలి!

## టీడీపీ నాయకుల రిలే నిరాహారదీక్ష

**పలమనేరు**

మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కడిగిన ముత్యంలా బయటకొస్తారని టీడీపీ నాయకులు తెలిపారు. చిత్తూరు జిల్లా పలమనేరులో చంద్రబాబు నాయుడు అరెస్ట్ పై టీడీపీ శ్రేణులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద రిలే నిరాహారదీక్ష లో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ తమ నాయకుడిపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. పరిపాలన చేతగాని సిఎం జగన్ ప్రతిపక్షాలపై కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారన్నారు. నీ కేసులకు భపడేది లేదు జగన్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు.

## నిరుద్యోగుల కోసం నిరసన

**హైదరాబాద్, సెప్టెంబర్ 13**

బీజేపీ 24 గంటల ఉపవాస దీక్ష ప్రారభమైంది. కేసిఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా?ధర్నాచౌక్, ఇందిరా పార్క్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి దీక్ష చేపట్టారు. గురువారం ఉదయం 11 గంటల వరకు దీక్ష కొనసాగనుంది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక పూట తింటూ ఒక పూట ఉపవాసం ఉంటున్న నిరుద్యోగ యువతకు సంఘిబావనికి ఈ ఉపవాస దీక్ష చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ పోరాటంలో కీలకంగా ఉంది యువత అన్నారు. ప్రాణాలకు తెగించి పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ అడిగితే కాల్చిపారేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ ఆరోపించారు. తెలంగాణ కోసం విద్యార్థులు కాలికి గజ్జ కట్టి అడారని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వదని 12 వందల మంది ఆత్మ బలిదానం చేసుకుందని అన్నారు. కెసిఆర్ కుటుంబం కి సంబంధించిన వ్యక్తి ఒకరు పెట్రోల్ పోసుకున్నారని గుర్తు చేశారు. అయితే అప్పటి నుంచి ఈ రోజు వరకు ఆయనకు అగ్గిపెట్టె దొరకలేదని వ్యంగాస్త్రం వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతపై వివక్షతతో ఉందన్నారు. విశ్వ విద్యాలయాలు కల కల లడుతాయని, ఖాళీలు భర్తీ అవుతాయని అనుకున్నారని తెలిపారు. ఉద్యోగాలు వస్తాయని భావించారని తెలిపారు. నిరుద్యోగ యువతను పథకం ప్రకారం మోసం చేసింది ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ చేతకాని తనం వల్ల పేపర్ లీకేజీ లు అవుతున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు.

## అవినీతి పరులకు శిక్ష తప్పదు

**గూడూరు**

అవినీతి చేసేవారికి చట్టం నుండి శిక్ష తప్పదని మాజీ ముఖ్యమంత్రి పై ప్రజల్లో ఎక్కడ అభిమానం లేదని ఆయన అరెస్టుపై ఎవరు స్పందించడం లేదని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగా మురళి వెల్లడించారు . గూడూరు పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడారు. గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఎమ్మెల్సీ మేరీగా మురళి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ అవినీతికి పాల్పడిన ఎంతటి వారి కైనా శిక్ష తప్పదని న్యాయవ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం పెరిగిందని అన్నారు . స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని 300వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని గుర్తు చేశారు . మాజీ ముఖ్యమంత్రి అరెస్టు న్యాయబద్ధంగా జరిగిందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని ఆయన అరెస్టుపై స్పందన కరువైందని టిడిపి అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి లక్ష కోట్ల రూపాయల అవినీతి చేశారని అవాస్తవాలు ప్రచారం చేశారని పేర్కొన్నారు .

## యువత జనసేనకు ఓటెయ్యాలి

**మదనపల్లె**

దేశ, రాష్ట్ర భవిష్యత్తు యువత పై ఉందని, కావున వారీ మొదటి ఓటును జనసేనకు వేసి గెలిపించాలని జనసేన నాయకులు రామాంజనేయులు తెలిపారు. నేడు మదనపల్లె బిసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో కలిసి నా మొదటి ఓటు జనసేనకే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దారం అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నిజాయితీ కలిగిన నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన బాధ్యత యువత పై ఉందన్నారు. కావున జనసేన పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

## ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఏపీ జైళ్ల శాఖ

**విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ డెవలప్మెంట్, ఏపీ జైళ్లశాఖ సంయుక్తంగా విశాఖలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న అన్ని రాష్ట్రాల జైళ్ల అధిపతుల 8వ జాతీయ సదస్సు ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జైళ్ల శాఖలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.ప్రధానంగా వర్చువల్ విధానంలో కోర్టు కేసుల విచారణను ప్రారంభించిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందని చెప్పారు. ఖైదీలను దండించడానికే కాకుండా జైళ్లలో వారి సంక్షేమానికి కూడా చర్యలు తీసుకోవడం మంచి పరిణామమని ప్రశంసించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఖైదీలకు కార్పొరేట్ వైద్యంతోపాటు శిక్ష పూర్తయిన అనంతరం వారి జీవనోపాధికి ఉపయోగపడేలా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుండటం మంచి ఆలోచన అని అన్నారు.

# వట్టే అనుచరులు బెదిరిస్తున్నారు

**జానయ్య తో ప్రాణ భయం ఉంది**

**18 ఎఫ్.ఐ.ఆర్ లు ఉన్నా, ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు**

**వెంటనే జానయ్య తో పాటు ఆయన అనుచరులను అరెస్ట్ చేయాలి**

**ఎస్పీ రాజేంద్రప్రసాద్ తో బాధితుల గగ్గోలు**

**మూకుమ్మడిగా కలిసి మరోమారు పిర్యాదు చేసిన జానయ్య బాధితులు**



**సూర్యాపేట**

న్యాయం కోసం పోలీసు స్టేషన్ మెట్లెక్కిన తమను వట్టే జానయ్య తో పాటు ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని, వారి తో మాకు ప్రాణ భయం ఉందని సూర్యాపేట జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు ను ఆశ్రయించారు డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ బాధితులు. ఇటీవల కాలం లో మా హక్కులను భంగం కలిగిస్తూ, రివాల్వర్ తో బెదిరించి భూములను ఆక్రమించుకున్నారనే నెపం తో జిల్లా లోని పలు స్టేషన్ లనలో బాధితులు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే. 2009 నుండి నేటి వరకు 18 ఎఫ్. ఐ. ఆర్ లు నమోదు అయ్యాయి. ఇక పిర్యాదు లు వంద క్రాస్ అయ్యాయి. అయితే పోలీసులు అరెస్ట్ చేయకుండా జానయ్య హైకోర్టు లో దాఖలు చేసిన పిటీషన్ ను డిస్మిస్ చేయడం తో ఆయన అనుచరులు కేసు లు విత్ డ్రా చేసుకోవాలని బెదిరిస్తున్నారని, వారి తో మాకు ప్రాణ భయం ఉన్న కారణాగా, జానయ్య తో పాటు ఆయన అనుచరులను వెంటనే తక్షణమే అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వంద మంది కి పైగా జానయ్య బాధితులు అడిషనల్ ఎస్పీ ని కలిసి మరోమారు పిర్యాదు చేశారు. స్పందించిన అడిషనల్ ఎస్పీ ఎస్పీ గారి ఆదేశాల మేరకు త్వరలోనే జానయ్య ఆయన అనుచరులు ఎక్కడ ఉన్నా పట్టుకుని , బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# యువతి వేషం వేసుకొని దొంగతనం

**కరీంనగర్, సెప్టెంబర్ 13**

ఎవరికీ అనుమానం రాకుండా.. లేడీ గేటప్ వేసాడు ఓ యువకుడు.. అంతే కాదు.. ఆయన అద్దెకు ఇచ్చిన షాప్ లో దొంగతనానికి పాల్పడ్డాడు.. ఎవరికీ అనుమానం రాకుండా.. ఈ ఇంటి దొంగ ఇలా ప్లాన్ చేసాడు.. చివరకు.. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుతే షాకయ్యే అసలు నిజం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జల్సాలకు అలవాటు పడిన ఓ యువకుడు ఎవరికీ అనుమానం రాకుండా యువతి వేషధారణ ధరించి తన భవనంలోని దుకాణంలోనే దొంగతనానికి పాల్పడ్డాడు. భార్యకు సంబంధించిన సవరం, అమె డ్రెస్ ధరించి గుట్టు చప్పుడు కాకుండా దొంగతనం చేశాడు. చోరీకి పాల్పడిన దృశ్యాలు దుకాణంలోని సీసీ కెమెరాలో రికార్డ్ కావడంతో పోలీసులు 48 గంటల్లోనే కేసును ఛేదించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ ఫ్లెక్సీ ప్రింటింగ్ దుకాణంలో యువతి వేషధారణతో చోరీ చేసిన మండల కేంద్రానికి చెందిన యువకుడు రామిండ్ల సుధీర్ ను రిమాండ్ కి తరలించామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. గ్రామంలోని రామిండ్ల నాంపల్లికి చెందిన భవనంలో మండలంలోని సింగారం గ్రామంలోని గనగోని బంటి లక్ష్మీనారాయణ ఫ్లెక్సీ ప్రింటింగ్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ నెల 9న రాత్రి దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. 11న ఉదయం దుకాణానికి వచ్చి చూడగా వెనుక ఉన్న తలుపు తీసి కనిపించింది. కౌంటరులోని రూ.3500 నగదు అపహరణకు గురైందని గమనించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.సమాచారం అందుకున్న ఎస్ఐ రమాకాంత్ ఆధ్వర్యంలోని పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం పలు వివరాలు సేకరించి సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాలను పరిశీలించారు. అయితే, ముందు దొంగతనానికి పాల్పడినది యువతిగా భావించారు. అనుమానం వచ్చిన పోలీసులు సుధీర్‌ను అదుపులోకి తీసుకుని తమదైన విచారించారు. తానే తన భార్యకు సంబంధించిన సవరంతో పాటు దుస్తులు ధరించి దొంగతనానికి పాల్పడ్డానని అంగీకరించాడు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ రమాకాంత్ వివరించారు.యువతి వేషధారణలో యువకుడు దొంగతనం చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# మళ్లీ 16న హైదరాబాద్ కు అమిత్ షా

**హైదరాబాద్, సెప్టెంబర్ 13**

తెలంగాణ విమోచన దిన వేడుకల కోసం కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్ర నేత అమిత్ షా తెలంగాణకు రానున్నారు. సెప్టెంబరు 17న ఈ వేడుకల్లో పాల్గొనడానికి ఒక్కరోజు ముందే అమిత్ షా హైదరాబాద్‌కు వస్తారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. ఈనెల 16న రాత్రి 7.55 గంటలకు ఔరంగాబాద్ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి రానున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా సీఆర్పీఎఫ్ సెక్టార్స్ ఆఫీసర్స్ మెస్‌కు చేరుకుని ఆ రోజు రాత్రి అక్కడే బస చేయనున్నారు. 17న ఉదయం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ కు చేరుకుని తెలంగాణ విమోచన దిన వేడుకల్లో పాల్గొననున్నారు. ఆ తర్వాత జరిగే బహిరంగ సభలో తెలంగాణ ప్రజల నుద్దేశించి అమిత్ షా ప్రసంగించనున్నారు.ఇటీవల కుటుంబ సభ్యులతో కలిసి అమెరికా పర్యటనకు వెళ్లిన ఎంపీ బండి సంజయ్ నేడు తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న బండి సంజయ్‌కు బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ అమెరికాలో ఉన్న తెలుగు ప్రజలంతా మోదీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నట్టు బండి సంజయ్ తెలిపారు. ఇండియాలో ఎన్నారైలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇచ్చిన బెనిఫిట్లు చాలా ఉన్నాయని, అందుకే మరోసారి బీజేపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. భారతీయులందరూ అమెరికాలో గల్లా ఎగరేసుకొని తిరుగుతున్నామంటే అమెరికాలో మోదీకి ఉన్న గౌరవమే అని అన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తప్ప అభివృద్ధి చెందబోదని అమెరికాలోని తెలంగాణ వాసులు చెప్పినట్లు బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో దసరా, సంక్రాంతి వచ్చినప్పుడు ఎలాగైతే సిటీ ఖాళీ అవుతుందో అదే విధంగా దేశంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. అమెరికాలోని భారత పౌరులు బీజేపీకి ఓటేసేందుకు వస్తామని చెప్పారని బండి సంజయ్ అన్నారు.

# చిల్లకూరు ఇసుక స్కాం ఇంకా పెద్దది

**గూడూరు**

వైసిపి ప్రభుత్వం కొండను తవ్వి చిట్టెలుక పట్టుకున్నట్లు 370 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని అక్రమంగా అరెస్టు చేశారని గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు . వైసీపీ ప్రభుత్వం ఆరోపిస్తున్న 370 కోట్లు కేవలం గూడూరు నియోజవర్గంలో చిల్లకూరు మండలంలో అక్రమంగా ఇసుక ద్వారా వైసిపి నాయకులు సంపాదిస్తున్న దానికంటే తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు . గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు . గూడూరు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే పాసిం సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 42 ప్రాంతాల్లో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా కేంద్రాలు ఏర్పాటు చేసి రెండు లక్షల పదమూడు వేల మంది విద్యార్థులకు మేలు చేకూర్చింది టిడిపి ప్రభుత్వం అని పేర్కొన్నారు . ఈ విషయాన్ని సిఐడి ఉన్నతాధికారులు స్వయంగా ఒప్పుకున్నారని తెలిపారు . గూడూరు నియోజకవర్గంలో విద్యానగర్ లో రెండు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . వైసిపి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో మనోధైర్యాన్ని దెబ్బతీసేందుకు కుట్ర పన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందని అక్రమ కేసు బనాయించాలని పేర్కొన్నారు . అయితే అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ తెలుగు మేరకు సోమవారం నిర్వహించిన రాష్ట్ర బంద్ విజయవంతమైందని గూడూరు పట్టణంలో వర్తకులు స్వచ్ఛందంగా బందుకు మద్దతు తెలుపుతూ దుకాణాలు మూసివేసారని అదేవిధంగా ప్రైవేటు విద్యాసంస్థలు నడపలేదని తెలిపారు . చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై నిరసన వ్యక్తం చేస్తూ గూడూరు తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టబోతున్నామని పోలీస్ అధికారుల అనుమతుల ఆధారంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర సమన్వయ సంయుక్త కార్యదర్శి కిరణ్ కుమార్ , అధికార ప్రతినిధి చించురామయ్య , పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులు , రూరల్ టిడిపి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రాజు , ఇజ్రాయిల్ కుమార్ , రహీం , టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీసీల రాజకీయ పోరాట యోధుడు ఆర్ కృష్ణయ్య

**సంగా రెడ్డి సెప్టెంబర్ 13**

రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య 67వ జన్మదిన వేడుకలు విద్యానగర్ బీసీ సంక్షేమ భవన్ లో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ను శాలువాతో పూలగుచ్చంతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా న్యాయం జరిగే వరకు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో చట్టాన్ని అనుసరించి ఒక న్యాయవాదిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కోవూరి సత్యనారాయణ గౌడ్ బీసీలకు జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో 50 శాతం పొలిటికల్ రిజర్వేషన్లు కల్పించే వరకు 10 లక్షల మందితో అలుపెరుగని పోరాటం చేస్తూ బీసీలకు న్యాయం చేకూర్చుటకు ముందు ఉంటానని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పులి సంగప్ప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు ఎర్రచందన స్మగ్లర్లు అరెస్ట్

**తిరుపతి**

ఏడుగురు ఎర్రచందనం స్మగ్లర్లను పోలీసులు అరెస్టు చేసారు.వారి నుంచి 3,70,80,000 /- రూపాయల విలువ గల 405 ఎర్రచందనం దుంగలు, ఒక లారీ, ఒక ఇన్నోవా కారు, సుజుకి ఎర్టీగా కారు స్వాదీనం చేసుకున్నారు.

రైల్వే కోడూరు సమీపంలోని శేషాచల అటవీ ప్రాంతము నుండి ఎర్రచందనపు దుంగలను సేకరించి వాటిని లారీ, కార్లలో లోడ్ చేసుకుని తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులకు అమ్మడానికి తరలిస్తుండగా పట్టుకున్నారు. ఈ ముఠాకు ప్రధాన సూత్రధారులు. సింగమల గిరిబాబు ఏ గిరి ఏ కెమికల్ గిరి, యజ్ఞం చంద్ర శేఖర్ ఏ శేఖర్ వారిపై గతంలో పీడీ యాక్టు ప్రయోగం జరిగింది, జైలు శిక్ష కూడా అనుభవించారు. వారితో పాటు మరో ఐదుగురు కుడా పోలీసులకు దొరికిపోయారు

జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ అవసరమైన ప్రతిచోట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి రోజు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. ఫలితంగా ఈ రోజు ఉదయం ఎర్రచందనం స్మగ్లింగ్ ను అడ్డుకుని స్మగ్లర్లను అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు.

## కేసీఆర్ కు ఓటు అడిగే హక్కు లేదు

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్**

బీజేపీ నాయకులందరూ 24 గంటల ఉపవాస దీక్షలో పాల్గొంటున్నారు. రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది నిరుద్యోగులు.. తినడానికి తిండి లేని స్థితిలో ఉన్నారు. వారికి సంఘీభావంగా బీజేపీ దీక్ష చేస్తున్నది. తెలంగాణ ఉద్యమంలో తెగించి పోరాటం చేసింది రాష్ట్ర నిరుద్యోగ యువత. 9 ఏండ్లుగా నిరుద్యోగ యువత విషయంలో రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యం వహించిందని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ ఛీఫ్ కిషన్ రెడ్డి అన్నారు.

బుధవారం నాడు ధర్నా చౌక్ లో 24 గంటల ఉపవాస దీక్షలో అయన పాల్గోన్నారు.కిషన్ రెడ్డి మాట్లాడుతూ 1969లో తెలంగాణ యువత ఉద్యోగాలు, భవిష్యత్ విషయంలో అనేక పోరాటాలు చేశారు. ఆ రోజు కాంగ్రెస్ ప్రభుత్వ పోలీసు తూటాలకు 369 మంది బలయ్యారు. ఆరోజు కాల్చి చంపింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు, విద్యార్థులు చదువు మానేసి.. మాకు తెలంగాణ కావాలి, ఉద్యోగాలు కావాలని పోరాటం చేశారు. తెలంగాణ రాదేమోనని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వదేమోనని 1200 మంది బిడ్డలు ఆత్మబలిదానం చేసుకున్నారు. కానీ ఆత్మబలిదానాలు చేసుకున్న వందల మంది యువకుల.. కుటుంబాలు నేడు రోడ్డున పడ్డాయి.

## మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టిద్దాం !

## పర్యావరణాన్ని కాపాడుదాం !!...

**జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ చే హైదరాబాద్ జిందాబాద్ పోస్టర్ ఆవిష్కరణ.**

రాబోయే వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలనే వాడాలని, పర్యావరణాన్ని కాపాడాలనే సందేశంతో హైదరాబాద్ జిందాబాద్ పోస్టర్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఈరోజు జిహెచ్ఎంసి కమిషనర్ శ్రీ ఆ. రోనాల్డ్ రోజ్ గారు జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె. వీరయ్య మాట్లాడుతూ హైదరాబాదు నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చాలని హైదరాబాద్ జిందాబాద్ ఆకాంక్షిస్తున్నదని, అందులో భాగంగా రాబోయే వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు నగరవాసులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి సహకారంతో వేలాది మట్టి గణపతి విగ్రహాలను ఉచిత పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ ఉపాధ్యక్షులు బీఎన్ సుదర్శన్, పి. శ్రీనివాసరావు సంయుక్త కార్యదర్శులు ఓ.శ్రీనివాసరావు, మోహన్ నాయుడు లు పాల్గొన్నారు.

# పగలు కూలీలు... రాత్రి కేడీలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 13:**

హైదరాబాద్ మహానగరంలో కొత్త రకం దొంగల ముఠా రెచ్చిపోతుంది. ఇళ్లలోకి చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలను గురించి విన్నాం. మొబైల్ ఫోన్ల చోరీలు, చైన్ స్నాచింగ్స్ సర్వసాధారణం. రాత్రింబగుళ్ళు తేడా లేకుండా రెక్కీ నిర్వహించి.. పక్కా ప్లాన్‌తో అందినకాడికీ దోచుకొని వెళ్తుంటారు. కానీ దొంగలలో ఈ దొంగలు వేరు. ఫోన్స్, ఇళ్లలో చోరీ రొటీన్ అనుకున్నారేమో.. ఏకంగా మూగ జీవాలనే టార్గెట్ చేశారు. ఆ ఊరిలో చీకటి పడుతుందంటే చాలు గొర్రెలు మాయం అవుతాయి. దీంతో ఫోకస్ పెట్టిన పోలీసులు.. దొంగతనానికి పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఆగస్టు 28న వికారాబాద్ జిల్లా పూడూరు మండలం రేగడి మామిడిపల్లిలో 20 గొర్రెలు కనిపించకుండాపోయాయి. దీంతో రాములు అనే గొర్రెల కాపరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సిసి టివి ఫుటేజ్ ల ఆధారంగా నేరస్థులను గుర్తించారు పోలీసులు. ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా దేవన కొండ, యమ్మూరు, పెద్ద కడవూరుకు చెందిన ఎనిమిది మంది ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. పదేళ్ళుగా వేర్వేరు రాష్ట్రాల్లో గొర్రెలను దొంగిలించి హైదరాబాద్‌లోని మార్కెట్‌లో అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ ముఠా సభ్యులు పగటిపూట కూలి పనివారిగా.. గ్రామాల్లో సంచరిస్తూ గొర్రెల మందలను గుర్తించి రాత్రిపూట చోరీలకు పాల్పడుతున్నట్టు పోలీసులు తెలిపారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు.. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం గాలిస్తున్నారు.

# వివాదాల కాకతీయ యూనివర్శిటీ

**వరంగల్, సెప్టెంబర్ 13:**




కాకతీయ యూనివర్సిటీ రగిలిపోతోంది. పీహెచ్?డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయంటూ విద్యార్థులు, సంఘాలు నిరసన చేపట్టగా పోలీసులు అరెస్ట్ చేయడం, తమ కాళ్లు, చేతులు విరిగేలా కొట్టారంటూ స్టూడెంట్లు ఆరోపణలు చేయడం, ఎంజీఎంలో అర్ధరాత్రి హైడ్రామా, పోలీసుల వివరణ, హాస్టళ్ల మూసివేత..ఇలా కేయూలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలతో వర్సిటీ అట్టుడుకుతోంది. పీహెచ్?డీ అక్రమాలపై విచారణ జరపడంతో పాటు పోలీసుల దాడిని ఖండిస్తూ విద్యార్థులు నిరసన దీక్ష కొనసాగిస్తున్నారు. అయినా సర్కారు నుంచి స్పందన లేకపోవడంతో కేయూ స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా బంద్?కు పిలుపునిచ్చారు. తమ ఉద్యమాన్ని నిర్వీర్యం చేయాలని వర్సిటీ ఆఫీసర్లు క్యాంపస్ కాలేజీలు, హాస్టళ్లకు సెలవులిచ్చి, తాళాలేశారని మండిపడుతున్నారు. పరీక్షలు కూడా వాయిదా వేయడంతో ఆఫీసర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆరేండ్ల తర్వాత కేయూలో పీహెచ్ డీ అడ్మిషన్లకు నోటిఫికేషన్ రిలీజ్ చేయగా..పైరవీలు, కాసులకు కక్కుర్తి పడి ఆఫీసర్లు వాటిని అమ్ముకున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ నెల మొదటి వారం నుంచి స్టూడెంట్లు ఆందోళనకు దిగారు. అక్రమాల వల్ల అర్హత కలిగిన విద్యార్థులకు అన్యాయం జరుగుతోందంటూ ప్రిన్సిపాల్?ఆఫీసులో నిరసన చేపట్టగా పోలీసులు అరెస్టు చేశారు. తమను టాస్క్? ఫోర్స్? ఆఫీస్?కు తీసుకెళ్లి కొట్టడంతో కాళ్లు, చేతులు విరిగాయని ఆరోపించారు.అప్పటినుంచి క్యాంపస్? అగ్నిగుండంగా మారగా.. విద్యార్థులు చేపట్టిన నిరసన దీక్షకు వివిధ పార్టీల మద్దతు తెలుపుతుండడం, వారి రోజూవారీ ఆందోళనలతో క్యాంపస్? హోరెత్తుతోంది.పీహెచ్?డీ అడ్మిషన్ల అవకతవకలపై తాము చేస్తున్న ఉద్యమాన్ని చల్లార్చేందుకు వర్సిటీ అధికారులు ఏ కారణం చూపకుండానే ఈ నెల 3 నుంచి 10 వరకు క్యాంపస్? కు సెలవులు ప్రకటించారని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. అప్పటికీ తాము శాంతించకపోవడంతో 18వ తేదీ వరకు సెలవులు పొడిగించారంటున్నారు. హాస్టళ్లు క్లోజ్? చేసి తాళాలు వేయడంతో ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వచ్చిందని చెబుతున్నారు. సెలవులు ప్రకటించిన ఆఫీసర్లు వర్సిటీ పరిధిలో జరగాల్సిన బీపీఎడ్, ఎంపీఎడ్, ఎల్ఎల్‌బీ(3 వైడీసీ, 5వైడీసీ) ఫైనల్? సెమిస్టర్ల పరీక్షలు కూడా వాయిదా వేశారు. బీపీఎడ్ ?గ్రూపులకు సెప్టెంబర్? 6 నుంచి 13వరకు, ఎల్?ఎల్?బీ పరీక్షలు 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జరగాల్సి ఉంది. కానీ, 18వ తేదీ వరకు సెలవులు ప్రకటించిన ఆఫీసర్లు మళ్లీ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారో స్పష్టత ఇవ్వలేదు. దీంతో ఈ పరీక్షలు అయ్యాక ఏం చదవాలో ప్లాన్?తో ఉన్న విద్యార్థులు గందరగోళంలో పడ్డారు.వర్సిటీ వీసీగా తాటికొండ రమేశ్? బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి అక్రమాలు పెరిగిపోయాయని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఆయనకు వీసీగా కొనసాగే అర్హతే లేదని, వీసీ వచ్చినప్పటి నుంచి కేయూలో జరిగిన పరిమాణాలు, వీసీగా పాలనపై సోమవారం కేయూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో చార్జ్ షీట్ రిలీజ్ చేశారు. పీహెచ్?డీ కేటగిరీ 1, 2 అక్రమాలు, కేయూ భూముల కబ్జాలు, వర్సిటీలో అక్రమ నియామకాలు, వీసీపై ఉన్న కేసులు, అక్రమ బదిలీలు తదితర అంశాలను అందులో పొందుపరిచారు. రెండున్నరేండ్లలో వీసీ చేసిన అవినీతి, అక్రమాలపై కమిటీ వేసి విచారించాలని స్టూడెంట్స్ డిమాండ్? చేస్తున్నారు.పరీక్షల విషయంలో ఆఫీసర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో లా కాలేజీకి చెందిన ఫైనల్ ఇయర్? స్టూడెంట్ భగత్ ఆవేదనకు గురయ్యాడు. ఆయనకు ఇటీవల కర్నాటక సెంట్రల్ యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం సీటు రాగా..అడ్మిషన్ ఫీజు కట్టాడు. కేయూలో టెన్త్? సెమిస్టర్? ఎగ్జామ్స్ కంప్లీట్? కాకపోవడంతో అక్కడి ఆఫీసర్ల నుంచి పర్మిషన్? తీసుకున్నాడు. కానీ, పరీక్షలు రెండు సార్లు వాయిదా వేయడం, ఎగ్జామ్స్ ఎప్పుడు కండక్ట్ చేస్తారో క్లారిటీ ఇవ్వకపోవడంతో సెంట్రల్? యూనివర్సిటీ సీటు రద్దవుతుందేమోనని భయపడ్డాడు. మరోసారి గడువు కోరేందుకు కర్నాటక సెంట్రల్ యూనివర్సిటీ వెళ్లిన భగత్..అక్కడి నుంచి సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు

# చంద్రబాబు నాయుడు అరెస్టు ఫలితం వైసీపీ పతనం

## గుర్తుపెట్టుకో జగన్ రెడ్డి

**కౌతాళం**

మండలం పరిధిలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టు తో సంబరాలు చేసుకుంటున్న వైసీపీ పార్టీ కి పతనం మొదలైంది అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు వారు చంద్రబాబు కు మద్దతు గా మేము సైతం అంటు మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం లో రిలే నిరహా?ర దీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి ని అక్రమ అరెస్టు చేయడం ప్రజలు గమనిస్తూ న్నారు అని రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వం కి తగిన బుద్ధి చెపుతారు అని త్వరలో చంద్రబాబు నాయుడు ఆణిముత్యం లాగా బయటికి వస్తారు అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు ఈ దీక్ష కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దేని,తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు బాపురం సుదీర్ రెడ్డి, క్లస్టర్ ఇన్ చార్జ్ లు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, కోట్రేష్ గౌడ్, మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిపుసుల్తాన్,డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజానంద్, టి యన్ యస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివమూర్తి,బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, కురువ వీరేష్, మౌలసాబ్, హల్వి ఉసేని, కౌతాళం మండలం అన్ని గ్రామాలు నాయకులు కార్యకర్తలు దీక్ష లో కూర్చున్నారు సంఘీభావం గా కోసిగి బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, జ్ఞానేష్,చావిడి వెంకటేష్,మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి రాజాబాబు ఐ టిడిపి మంజునాత్ దేని, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు

# మిత్ర ఫౌండేషన్ ప్రారంభం

**తిరుపతి**




మనకు ప్రకృతి ఏం చేసింది అన్నది ముఖ్యం కాదు మనం ప్రకృతికి ఏం చేశాము అనేది ముఖ్యం అని మిస్ ఇండియా ఐకానిక్ దివా 2023 విజేత భావన చిన్నతంబు అన్నారు. తిరుచానూరు వద్దగల శిల్పారామం లోఅడిక్షన్ ఫ్యాషన్ వీక్ 2023నీ కే జే ఎం డ్రీమ్ ఎంటర్టైన్మెంట్ సంస్థ అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్ గా భావన చిన్న తంబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 70 మంది మోడళ్ళు క్యాట్ వాక్ చేసి చూపురలను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మిత్ర ఫౌండేషన్ సామాజిక సేవ సమస్తను ప్రారబించారు.ఈ సందర్భంగా భావన చిన్న తంబు మాట్లాడుతూ ఈ సమాజం నాకు ఎంతో మేలు చేసిందని తిరిగి ఆ సమాజానికి నా ద్వారా ఎంతో కొంత మేలు చేయాలని తలంపుతో ఈ మిత్ర ఫౌండేషన్ ప్రారంభించామని స్పష్టం చేశారు. ఆ స్వచ్ఛంద సేవా సంస్థ మాటలు చెప్పే సమస్త కాదని చేతల్లో చూపిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ ఆఫీస్ బేరర్స్ గోపికృష్ణ చిన్నతంబు, రాగిపాల బాలాజీ ,పులికంటి మోహన్ రెడ్డి, పెద్దపూడి ప్రసాద్ ,దామోదర్ రెడ్డి మల్లిక తదితరులు పాల్గొన్నారు

# వచ్చే నెల నుంచి హైదరాబాద్ రోడ్లపై విద్యుత్ బస్సులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 13**

తెలంగాణ ఆర్టీసీ అదిరిపోయే న్యూస్ చెప్పింది. బస్సుల్లో నగదు రహిత ప్రయాణం చేసే వెసులుబాటు కల్పిస్తోంది. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపులు చేసే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ సహా ఆపైస్థాయి బస్సులు అన్నింట్లో ఐ-టిమ్స్ పరికరాలను అందుబాటులోకి తెస్తున్నారు. డెబిట్, క్రెడిట్ కార్డులతో పాటు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి వాటితో చెల్లింపులు చేయొచ్చని చెబుతోంది. ఈమేరకు బండ్లగూడ బస్ డిపోను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. డిపోలోని ఆర్డినరీ, మెట్రో సహా మొత్తం 145 బస్సుల్లో ఐ-టిమ్స్ ను వాడేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అనంతరం కంటోన్మెంట్ డిపోలో అమలు చేశాక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,300 బస్సుల్లో దశలవారీగా ప్రవేశ పెట్టేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో టికెట్ తీసుకునేటప్పుడు చిల్లర సమస్యతో కండక్టర్లు, ప్రయాణికుల అనేక సమస్యలు వస్తుంటాయి. చిల్లర ఇవ్వమని కండక్టర్, లేవని ప్రయాణికులు గొడవలు పడిన సంఘటనలు కోకొల్లలు. అయితే ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టడానికి యాజమాన్య బట్ టికెట్లను రౌండ్ ఫిగర్లుగా మార్చింది. రూ.10, 15, 20, 25.. ఇలా రౌండ్ ఫిగర్ చేసేసింది. అయినప్పటికీ సమస్యలకు చెక్ పడలేదు. దీంతో దూర ప్రాంత, అధిక ఛార్జీలు ఉండే 700 బస్సుల్లో (సూపర్ లగ్జరీ, ఏసీ బస్సుల్లో) ఐ-టిమ్స్ ను ప్రవేశ పెట్టారు. మిగిలిన 8 వేల 300 బస్సుల్లో సాధారణ టిమ్స్ మాత్రమే ఉన్నాయి. కానీ ఇప్పుడు వీటిల్లో కూడా నగదు రహిత ప్రయాణాన్ని అందుబాటులోకి తెచ్చి.. ఇటు ఉద్యోగులతో పాటు ప్రయాణికుల సమస్యలను తీర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణలో ఆర్టీసీబసుల్లో ప్రయాణించే ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పింది. బస్సుల్లో ఫ్రీ వైఫై సదుపాయం కల్పిస్తున్నట్టు ప్రకటించింది. ఈ సదుపాయం అందుబాటులోకి వచ్చినట్టు ఆర్టీసీఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు. గ్రేటర్ జోన్ పరిధిలో వచ్చే నెల నుంచి విద్యుత్ బస్సులను నడిపాలని తెలంగాణ ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. కొత్తగా వచ్చే విద్యుత్ బస్సులను నగరంలో ఏయే మార్గాల్లో నడపాలనే దానిపై ఆర్టీసీ అధికారులు ఆన్ లైన్ సర్వే చేస్తున్నారు. ముఖ్యంగా ఏ మార్గంలో విద్యుత్ బస్సులు నడిపితే ఆక్యుపెన్సీ పెరుగుతుంది, పాత మార్గాల్లోనే వీటిని నడపాలా లేదా కొత్త మార్గాలను ఎంపిక చేయాలా అని ఆలోచిస్తుంది. అంతేకాకుండా మెట్రో రైళ్లు ఉన్న మార్గాల్లో నడిపితే లాభం ఉంటుందా అనే దానిపై ప్రజల స్పందన కోరుతున్నారు. ఇందుకోసమే ఆన్ లైన్ లో సర్వే నిర్వహించి.. ఆపై నిర్ణయం తీసుకోనున్నారు. ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న నిర్ణయంతో వచ్చే ఆరు నుంచి ఏడాదిలోగా దాదాపు వెయ్యికి పైగా విద్యుత్ బస్సులను నడిపించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే ఒలెక్ట్రా కంపెనీతో కూడా ఆర్టీసీ యాజమాన్యం ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే అందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. నగరంలో నడిపించే విద్యుత్ బస్సులు నాన్ ఏసీగా ఉంటాయి. అందుకు సంబంధించిన నమూనా బస్సును ఇప్పటికే ఒలెక్ట్రా విడుదల చేసింది. అన్ని సక్రమంగా ఉంటే నగరంలో తొలి విడతగా 28 బస్సులను తీసుకురానున్నారు. నగరంలో వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంతో పాటు నగర ప్రజలకు ప్రాణవాయువు పెంచాలన్న లక్ష్యంతోనే ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను తీసుకు వస్తోంది. అయితే ప్రస్తుతం నగరంలో తిరుగుతున్న కాలం చెల్లిన బస్సులను స్క్రాప్ కు పంపించి.. వాటి స్థానంలో విద్యుత్ బస్సులను ఏర్పాటు చేస్తోంది.

# ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా ?ఎమ్మెల్యే పయయావుల కేశవ్

**అనంతపురం**

ప్రశ్నించిన వారందరినీ అరెస్టు చేసుకుంటూ వెళ్తారా ? ఇలానే చేసుకుంటూ పోతే రెండు సీట్లకే పరిమితమవుతారు. ప్రాథమిక ఆధారాలు లేకుండా కేసు నమోదు చేసి అరెస్టు చేస్తారా అని టీడీపీ ఎమ్మెల్యే పయయావుల కేశవ్ ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక 2021లోనే సీమెన్స్ అద్భుత పనితీరు ప్రదర్శించిందని సర్టిఫికెట్ ఇచ్చారు కదా ? ? ఒప్పందం ప్రకారం సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ అన్ని అందాయని ఒకవైపు చెబుతున్నారు కదా? నిధులు పక్కదారి పట్టాయంటున్నారు. ఇంత వరకు నిరూపించలేకపోయారని అయన అన్నారు. కేవలం అవినీతి మరకను చంద్ర బాబుకు అంటించాలనేదే జగన్ కుట్ర. అక్రమ కేసులకు టీడీపీ భయపడదు ? రేపు రాజకీయ రణక్షేత్రంలో టీడీపీ పదింతల శక్తితో ఎదుర్కొంటుంది. ప్రభుత్వం, సీమెన్స్, డిజైన్ టెక్ ఒప్పందం చేసుకున్నాయి . సీమెన్స్ కూడా ఎలాంటి ఫిర్యాదు చేయలేదే ? సీమెన్స్ సంస్థను ప్రతివాదిగా ఎందుకు చేర్చలేదు. ఒక్క రూపాయి అయినా పక్కదారి పట్టిందని నిరూపించగలరా ?. నాలుగేళ్లలో ఏ ఒక్కరోజైనా నోటీసు ఇవ్వలేదు. ప్రజా వ్యతిరేకతను దృష్టి మళ్లించేందుకే జగన్ ప్రయత్నాలు. కోర్టులో సమాధానం చెప్పలేకపోతున్నారు. ఒప్పందం చేసుకున్న సీమెన్స్ ను కోర్టు పరిధిలోకి ఎందుకు తీసుకురావట్లేదు. ఆరోపణ చేసి తప్పుడు సమాచా రాన్ని ప్రచారం చేస్తున్నారు. ఓటమి భయంతోనే టీడీపీపై దుష్ప్రచారం మొదలు పెట్టారు. నిజాలు వెలుగులోకి వస్తాయనే సీమెన్స్ ను పక్కన పెడుతున్నారని అయన అన్నారు.

# బీజేవైఎం మైనంపల్లి అనుచరుల మధ్య తీవ్ర ఘర్షణ

**సికింద్రాబాద్**

అల్వాల్ లో బీజేవైఎం కార్యకర్తలు, ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అనుచరుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. రాక్ ల్యాండ్ రెవెన్యూ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. మైనంపల్లి అనుచరులు రాంగ్ ల్యాండ్ రెవెన్యూలో కబ్జా చేశారంటూ బాధితులె ఆరోపించారు. బాధితుల పక్షాన నిలిచిన బీజేవైఎం కార్యకర్తలు . రాక్ లైన్ రెవెన్యూ కార్యాలయ అద్దాలు గోడలను ధ్వంసం చేసారు. రెవెన్యూ మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం కారణంగానే తాము రంగంలోకి దిగినట్లు బీజేవైఎం జాతీయ కోశాధికారి సాయిప్రసాద్ వెల్లడించారు. అద్దాలు ధ్వంసం చేస్తున్న తరుణంలో మైనంపల్లి అనుచరులు ఒక్కసారిగా రంగ ప్రవేశం చేసారు. బీజేవైఎం నాయకులపై రాళ్లు కర్రలతో విచక్షణ రైతంగా దాడికి పాల్పడ్డారు. బీజేవైఎం నాయకులను కర్రలతో తరిమికొట్టారు

# డీఎస్ ఆరోగ్య పరిస్థితి విషమం..

కాంగ్రెస్ సీనియర్ నేత, పీసీసీ మాజీ చీఫ్ ధర్మపురి శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. శ్వాస తీసుకోవటానికి డి. శ్రీనివాస్ ఇబ్బంది పడుతున్నట్లు సిటీ న్యూరో ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఐసీయూలో ఆయనకు చికిత్సను అందిస్తున్నారు. 48 గంటల పాటు అబ్జర్వేషన్ అవసరమని డాక్టర్లు చెబుతున్నారు. రెండు రోజుల క్రితం శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు సిటీ న్యూరో ఆస్పత్రిలో చేర్చారు. గత రెండు రోజులుగా వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. డీఎస్ ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఆయన అభిమానులు ఇప్పటికే సిటి న్యూరో ఆస్పత్రికి తరలివస్తున్నారు.డీఎస్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అంతకు ముందు ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. ఆ దెబ్బతో పక్షవాతానికి గురయ్యారు. మార్చి నెలలో తీవ్ర అనారోగ్యానికి గురవ్వగా ఇదే సిటీ న్యూరో సెంటర్‌కు తరలించిన కుటుంబ సభ్యులు చికిత్స అందించారు. కొద్ది రోజుల తర్వాత డీఎస్ కోలుకున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం డీఎస్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు. డీఎస్ ఆరోగ్యంగా తిరిగి రావాలని పూజలు చేస్తున్నారు. డీఎస్ ఆరోగ్యంపై కాంగ్రెస్ కీలక నేతలు ఎప్పటికప్పుడు ఆరాతీస్తున్నారు.1948, సెప్టెంబరు 27న నిజామాబాద్ జిల్లాలో జన్మించిన డి.శ్రీనివాస్...నిజాం కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. డీఎస్ పొలిటికల్ కెరీర్ కాంగ్రెస్ పార్టీ నుంచి సాగింది. పార్టీలో ఉన్నత పదవులను చేపట్టారు. 1989లో నిజామాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి...తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డి.సత్యనారాయణ పై గెలుపొందారు. తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టిన డీ శ్రీనివాస్ ను మంత్రి పదవి వరించింది. 1998లో తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పగ్గాలు చేపట్టారు. 1999లో బీజేపీ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణను ఓడించి రెండవసారి శాసనసభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ శాసనసభ ఉప నాయకుడిగా పనిచేశారు.2004, 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. 2004లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2004లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సతీష్ పవార్ ను ఓడించి మూడవసారి శాసనసభకు ఎన్నికయ్యారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారంలోకి వచ్చినా.. డీఎస్ మాత్రం ఓటమి పాలయ్యారు. నిజామాబాద్ నుంచి పోటీ చేసిన ఆయన బీజేపీ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ చేతిలో పరాజయం పాలయ్యారు. 2010లో జరిగిన ఉప ఎన్నికలలో డి.శ్రీనివాస్ మరోసారి లక్ష్మీనారాయణ చేతిలో ఓటమి పాలయ్యారు. 2014లో నిజామాబాద్ రూరల్ నుంచి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ చేతిలో ఓడిపోయారు. 2015, జూలై 2న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి... గులాబీ పార్టీలో చేరారు. కేసీఆర్ రాజ్యసభకు నామినేట్ చేశారు. రాజ్యసభ పదవీ కాలం ముగిసే వరకు కూడా ఆ పార్టీలో ఉన్నా, కార్యక్రమాలకు దూరంగానే ఉన్నారు.కొంతకాలానికి బీఆర్ఎస్ పార్టీకి దూరమయ్యారు. ఈ ఏడాది మార్చిలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీఎస్‌కు ఇద్దరు కుమారులు.. ఒకరు సంజయ్, మరోకరు అరవింద్. సంజయ్ కార్పొరేటర్ విజయం సాధించినిజామాబాద్ మేయర్ గా పని చేశారు. మరో కుమారుడు ధర్మపురి అర్వింద్ బీజేపీలో చేరి, ఎంపిగా విజయం సాధించారు

## 19 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో "అతిథి" స్ట్రీమింగ్



వేణు తొట్టెంపూడి, అవంతిక మిశ్రా లీడ్ రోల్ లో నటించిన వెబ్ సిరీస్ "అతిథి". ఈ వెబ్ సిరీస్ ను రాండమ్ ఫ్రేమ్స్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై దర్శకుడు భరత్ వైజీ రూపొందించారు. ప్రముఖ దర్శకుడు ప్రవీణ్ సత్తారు షో రన్నర్ గా వ్యవహరించారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ నెల 19 నుంచి "అతిథి" వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాక్టర్ రవివర్మ మాట్లాడుతూ – డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 9 అవర్స్, పరంపర, సేవ్ ది టైగర్స్ లాంటి ఎన్నో సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్ లు వస్తున్నాయి. చాలా వాటిలో నేను పార్ట్ అవుతున్నందుకు డిస్నీ ప్లస్ హాట్ స్టార్ అంటే నాకు తెలియని అనుబంధం ఏర్పడింది. అతిథి గత వెబ్ సిరీస్ లు అన్నింటికంటే పెద్ద హిట్ అవుతుంది. వేణు గారు నవ్విస్తారని ఎక్స్ పెక్ట్ చేయకండి. భయపడతారు, మనల్ని భయపెడతారు. ఇంట్లో ఫ్యామిలీ అంతా అతిథి చూడండి. అన్నారు.

యాక్టర్ వెంకీ కాకుమాను మాట్లాడుతూ – అతిథిలో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. అన్ని ఎపిసోడ్స్ థ్రిల్లింగ్ ఉంటాయి. ఈ వెబ్ సిరీస్ ను కంప్లీట్ గా ఎంజాయ్ చేస్తారు. వేణు గారు, అవంతిక, సియా అందరూ సూపర్బ్ గా పర్ ఫార్మ్ చేశారు. అన్నారు.

దర్శకుడు వైజీ భరత్ మాట్లాడుతూ – ఒక చిన్న పాయింట్ తో చిన్న ప్రాజెక్ట్ గా చేయాలనుకున్నాను. అయితే క్రమంగా నేను అనుకున్నదానికంటే చాలా ఎక్కువ బడ్జెట్ వెబ్ సిరీస్ అయ్యింది. ప్రవీణ్ సత్తారు గారిని ఒక సినిమా స్క్రిప్ట్ రైటింగ్ కోసం కలిసినప్పుడు ఈ పాయింట్ చెప్పాను. ఆయనకు నచ్చి ప్రాజెక్ట్ మొదలైంది. అలాగే డిస్నీ హాట్ స్టార్ లో నా ఫ్రెండ్ సపోర్ట్ చేశాడు. అనురాధ గారికి సబ్జెక్ట్ నచ్చి వెబ్ సిరీస్ టేకప్ చేశారు. నేను అతిథి కథ చెప్పింది ఫస్ట్ వేణుగారికే. ఆయన ఒక కొత్త యాక్టర్ లా ఈ వెబ్ సిరీస్ చేశాడు. అతిథిలో హారర్, థ్రిల్లర్ అంశాలుంటాయి. ప్రతి ఏపిసోడ్ ట్విస్టులతో సాగుతుంది. ఫ్యామిలీ అంతా చూసే వెబ్ సిరీస్ ఇది. అన్నారు.

సినిమాటోగ్రాఫర్ మనోజ్ మాట్లాడుతూ – అతిథి మా టీమ్ అందరికీ మంచి ఎక్స్‌పిరియన్స్ ఇచ్చింది. మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్ ఇందులో ఉంటాయి. ఈ వెబ్ సిరీస్ ను వర్త్ టు వాచ్ అని చెప్పొచ్చు. అతిథి గురించి ఎక్కువగా రివీల్ చేయను. మీరు చూసి ఎక్స్‌పిరియన్స్ చేయాలి. ఈ నెల 19న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో చూడండి. అన్నారు.

హీరోయిన్ సియా గౌతమ్ మాట్లాడుతూ – అతిథితో ఫస్ట్ టైమ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ తో కలిసి పనిచేస్తున్నా. భయపెడుతూ థ్రిల్ అందించే వెబ్ సిరీస్ ఇది. వేణు గారితో నాకు ఎక్కువగా సీన్స్ ఉంటాయి. అవంతిక మిశ్రా మాయ క్యారెక్టర్ లో మిమ్మల్ని భయపెడుతుంది. అతిథి ఒక్క సీజన్ తో ఆగదు చాలా సీజన్స్ గా వస్తుందని ఎక్స్ పెక్ట్ చేస్తున్నాను. అని చెప్పింది.

మ్యూజిక్ డైరెక్టర్ కపిల్ మాట్లాడుతూ – నా ఫేవరేట్ హారర్ మూవీ ఆర్జీవీ దెయ్యం. ఆ సినిమా బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇన్ స్పైర్ చేస్తుంది. అతిథికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేసేందుకునెలా 15 రోజులు పట్టింది. యూనిక్ వెబ్ సిరీస్ ఇది. చూసి ఎంజాయ్ చేయండి. అన్నారు.

హీరోయిన్ అవంతిక మిశ్రా మాట్లాడుతూ – తెలుగులో హారర్ కంటెంట్ తక్కువగా వస్తుంటుంది. ఆ లోటును అతిథి తీరుస్తుందని చెప్పగలను. ఈ వెబ్ సిరీస్ లో కథ, స్క్రీన్ ప్లే, ప్రొడక్షన్ వ్యాల్యూస్, ఆర్టిస్టుల పర్ ఫార్మెన్స్ అన్నీ బాగుంటాయి. సరైన టీమ్ అతిథికి కుదిరింది. ఈ వెబ్ సిరీస్ లో మాయగా మీ ముందుకు వస్తున్నా. వేణు గారితో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. ఆయన ఎంతో సపోర్ట్ చేశారు. సియా మంచి కోస్టార్. డైరెక్టర్ వైజీ భరత్ మా దగ్గర పర్ ఫార్మెన్స్ చేయించేప్పుడు కాంప్రమైజ్ కాలేదు. హారర్ థ్రిల్లర్స్ ఇష్టపడేవారికి పర్ ఫెక్ట్ వెబ్ సిరీస్ అతిథి. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో చూడండి. అని చెప్పింది.

## తంతిరం ట్రైలర్ నెల 22న విడుదల




కొంత కాలంలో చిన్న సినిమా పెద్ద సినిమా అని లేకుండా కంటెంట్ ఉంటే చాలు కలకలం సృష్టిస్తున్నాయి ఈ క్రమంలోనే రూపొందించిన సినిమానే తంతిరం. తాజాగా ఈ సినిమానీ ట్రైలర్ విడుదలైంది. దీనికి అద్భుతమైన స్పందన వస్తోంది. ఈ తంతిరం హర్రర్ అంశాలతో కూడిన కుటుంబ కథ చిత్రంగా, భార్య భర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తిస్తూ రక్తి కట్టిస్తుంది. థ్రిల్లింగ్ కాన్సెప్టతో నవతరం నటీనటులతో తీసిన సినిమా కంటెంట్ మాత్రమే నమ్మిన ప్రొడ్యూసర్ సినిమా కోసం ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా సినిమా బండి బ్యానర్ పైన ఈ ఈ సినిమా నీ తెరకెక్కించారు ఈ సందర్భంగా

డైరెక్టర్ మాట్లాడుతూ ఈ సినిమా కోసం చలా కష్ట పడ్డాను థియేటర్లో మీరు త్రిల్ అవుతారు ఈ సందర్భంగా ప్రియాంక శర్మ మాట్లాడుతూ నా లైఫ్ లో చలా పెద్ద మూవీ అవుతుంది మిమ్మలి అందరినీ ఈ సినిమా భయపెడుతుంది

ఈ సందర్భంగా శ్రీకాంత్ గుర్రం మాట్లాడుతూ సినిమా చలా తక్కువ రోజుల్లో చలా బాగా తీశాము ఈ సినిమా ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోతుంది. ఇది పక్క ప్రతి ఒక్కరు థియేటర్లో చూడండి ఈ సందర్భంగా పొడ్యుసర్ శ్రీకాంత్ కంద్రగుల మాట్లాడుతూ సినిమా కోసం ఎక్కడా బడ్జెట్ తగ్గకుండా చేశాము హీరో శ్రీకాంత్ పేరు అందరికి వినిపించే పేరు అవుతుంది. నేను చలా మూవీ ఓవర్సీస్ రిలీజ్ చేశాను. ఈ మూవీ పాన్ ఇండియా మూవీ. ఈ నెల 22న థియేటర్ లోకి వస్తుంది చూసి హిట్ చేస్తారు అని అనుకుంటున్న. అని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

నటీనటులు: శ్రీకాంత్ గుర్రం, ప్రియాంక శర్మ ,అవినాష్ వెలందరు, శ్రీనివాసమూర్తి




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950